


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 237 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం - 29 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## జగన్ పాలనలో వైఫల్యాలు..

## మంత్రి కందుల దుర్గేష్ హాట్ కామెంట్స్



2

గుంటూరు జిల్లా : జగన్ పాలనలోని వైఫల్యాల నుంచి ఏపీ కోలుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించామని అన్నారు. ఇవాళ(మంగళవారం) గుంటూరు జిల్లా అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ఏబీవీపై ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయం..



2

అమరావతి, జనవరి 28: రిటైర్డ్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావుకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఆయన సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరిస్తూ సర్కార్ మంగళవారం నాడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ హయాంలో రెండు దఫాలుగా ఏబీవీపై జగన్ ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే. ఆ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 2020-2024 మధ్య రెండు సార్లు ఏబీవీ సస్పెండ్ అయ్యారు.

## ఎన్నికల వేళ సీఎంకు ఉపశమనం..

**సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి కి ఉపశమనం లభించింది. బీజేపీపై అతిషి, ఆప్ నేతలు తప్పుడు ఆరోపణలు చేశారని,**



2

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల వేళ 'ఆప్' సీనియర్ నేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి కి ఉపశమనం లభించింది. అతిషిపై బీజేపీ నేత ప్రవీణ్ శంకర్ కపూర్ వేసిన పరువునష్టం పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు మంగళవారంనాడు కొట్టివేసింది. అతిషి చేసిన వ్యాఖ్యలు ప్రత్యర్థి పార్టీని ఉద్దేశించి చేసినవే కానీ, నిర్దిష్ట వ్యక్తులను ఉద్దేశించి చేసినవి కావని కోర్టు పేర్కొంటూ

## ఉద్యోగాలపై మంత్రి కొలుసు

## పార్థసారధి కీలక ప్రకటన



బాపట్ల : మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏపీని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని మంత్రి కొలుసు పార్థసారధి ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను జగన్ సర్వనాశనం చేశారని విమర్శించారు. ఇవాళ(మంగళవారం) బాపట్ల జిల్లాలో మంత్రి కొలుసు పార్థసారధి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొని మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు లక్షల కోట్ల పెట్టుబడులను సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని అన్నారు. పోలవరం ప్రాజెక్టును జగన్ నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. మంత్రులు అసభ్య పదజాలం, సినిమా డైలాగులతో కాలం వెళ్లబుచ్చారని విమర్శించారు. 2027 కల్లా పోలవరాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు.

## నామినేటెడ్ పదవులు.. నేతలకు

# సీఎం చంద్రబాబు కీలక సూచనలు

- నేతల పనితీరు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు.
- కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం
- కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.
- 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు.



వివరాలు 2లో..

అమరావతి, జనవరి 28: టీడీపీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. సీయూబీఎస్‌లో సభ్యులుగా ఉంటేనే నామినేటెడ్ పదవులకు సిఫారసులు చేయాలని నేతలకు సూచించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వద్దకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ,

## అప్పుడు కనబడలేదా

## ఆర్థిక భారం.. షర్మిల ఫైర్



2

- ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గుర్తుచేస్తూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు ఇక శుభం
- నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేశారని ఆగ్రహం

విజయవాడ, జనవరి 28: ఏపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గుర్తుచేస్తూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్ అయిందంటూ వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు

## విశాఖ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్...

## ఆందోళన వద్దన్న ఏపీఎస్డీఎంఏ ఎండీ

**తుపానులు, వరదలు వస్తే చేపట్టాల్సిన చర్యలపై మాక్ డ్రిల్**

**ప్రాణనష్టం, ఆస్తి విధ్వంసం తగ్గించడమే లక్ష్యం**

**విపత్తుల వేళ ఎలా వ్యవహరించాలనేదానిపై అవగాహన**



ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) విశాఖ ఎయిర్ పోర్టులో రేపు (జనవరి 29) మాక్ డ్రిల్ నిర్వహించనుంది. తుపానులు, వరదలు సంభవించినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై ఈ సన్నాహక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్డీఎంఏ), ఏపీఎస్డీఎంఏ, ఎయిర్ పోర్టు అథారిటీ ఆధ్వర్యంలో ఈ మాక్ డ్రిల్ కు రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమం ద్వారా... తుపానులు, వరదల తదితర ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా వ్యవహరించాలనే విషయాలపై అవగాహన కల్పించనున్నారు. విపత్తులు వచ్చినప్పుడు ప్రాణనష్టం, ఆస్తి విధ్వంసం తగ్గించడమే లక్ష్యంగా ఈ మాక్ డ్రిల్ ఏర్పాటు చేశారు. ఈ మాక్ డ్రిల్ లో పోలీసులు, వైద్య సిబ్బంది, ఆపద మిత్ర వాలంటీర్లు పాల్గొంటారు. దీనిపై ఏపీఎస్డీఎంఏ ఎండీ రోణంకి కూర్మనాథ్ స్పందించారు. విశాఖ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్ చూసి ప్రజలు భయాందోళనలకు గురికావద్దని తెలిపారు.

## జగన్ నాడు నేడు..

# అసలు రహస్యం చెప్పిన కేంద్రం

2లో

- గత ప్రభుత్వంలో నాటి అధికారులు చేసిన నిర్వాకాల వల్ల విద్యా వ్యవస్థ ఏ విధంగా కుదేలైందో గణాంకాలతో సహా సదరు నివేదిక
- నేడు కార్యక్రమంతో విద్యా ప్రమాణాలు దిగజారాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం




న్యూఢిల్లీ, జనవరి 28: గత వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన నాడు - నేడు కార్యక్రమంతో విద్యా ప్రమాణాలు దిగజారాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలోని డొల్లతనాన్ని కేంద్రం బయట పెట్టింది. ఈ కార్యక్రమం పూర్తిగా0 అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించింది. అందుకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ మంగళవారం న్యూఢిల్లీలో బహిర్గతం చేసింది. గత ప్రభుత్వంలో నాటి అధికారులు చేసిన నిర్వాకాల వల్ల విద్యా వ్యవస్థ ఏ విధంగా కుదేలైందో గణాంకాలతో సహా సదరు నివేదిక వివరించింది. 2018 నుంచి 2024 వరకు విద్యా ప్రమాణాలను ఈ నివేదికలో పొందు పరిచింది. అయితే.. 2022 నుంచి 2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలు దిగజారినట్లు సదరు నివేదికలో పేర్కొంది. మరి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు లెక్కల్లో కూడికలు, తీసివేతలు వంటివి కూడా రావడం లేదని ఆ నివేదికలో సోదాహరణగా వివరించింది. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే 6 నుంచి14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలు 2018లో 63.2 శాతం ఉంటే...

## దావోస్ పర్యటనపై

# సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

- ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు.
- రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు
- మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని
- "విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం.



వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. దావోస్ పర్యటనతో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని చెప్పుకొచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా

## దావోస్ పర్యటన ద్వారా భారీ

## ఒప్పందాలు కుదిరాయన్న సీఎం



2

- ప్రభుత్వంపై నమ్మకం ఉంచి భారీ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయన్న సీఎం
- దావోస్ ద్వారా రూ.1.80 లక్షల పెట్టుబడులు వచ్చాయన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లో పెట్టుబడులు, వ్యాపారాలపై కొంతమంది దుష్ప్రచారం చేశారని, కానీ దావోస్ పర్యటన ద్వారా భారీ ఒప్పందాలు రావడంతో వారి ప్రచారం పటాపంచలైందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ... ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి అంతర్జాతీయ సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు

## మన హైదరాబాద్‌కు విలువైన మొక్కలను తీసుకువచ్చారు: చిరంజీవి

- రంగారెడ్డి జిల్లాలో 150 ఎకరాల్లో ఎక్స్‌పీరియం పార్క్‌ను తీర్చిదిద్దిన రాందేవ్ రావు
- పార్క్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.. పాల్గొన్న చిరంజీవి
- తనకు రాందేవ్ రావు అరుదైన మొక్కలు ఇచ్చారని వెల్లడి
- రియల్ ఎస్టేట్ బిజినెస్ కాకుండా... పార్క్‌ను తీర్చిదిద్దారని కితాబు



2

విలువైన భూమి ఉంటే ఎవరైనా రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసుకుంటారని,

## హైడ్రాకు ఫిర్యాదులు.. మాజీ ఎమ్మెల్యే ఫెన్సింగ్ నేలమట్టం..




2

**అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు**

**అందిన వెంటనే హైడ్రా స్పందిస్తూ...**

**వెంటనే రంగంలోకి**

**దిగిన హైడ్రా అధికారులు**

**మరోసారి ఫెన్సింగ్‌ను కూల్చివేశారు.**

**అక్రమాలపై వచ్చిన**

**పలు ఫిర్యాదుల ఆధారంగా**

**హైడ్రా అధికారులు విచారణ చేపట్టారు.**

సంగారెడ్డి జిల్లా , జనవరి 28: హైడ్రా మరోసారి పంజా విసిరింది. అమీన్ పూర్‌లో హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగి అక్రమ నిర్మాణాలను కూల్చివేశాయి.

## నల్గొండ రైతు

# మహాధర్నాలో కేటీఆర్

- కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం చెబుతారని కేసీఆర్ చెప్పారన్న కేటీఆర్
- కేసీఆర్ ప్రభుత్వం రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చిందన్న కేటీఆర్
- మోసం చేయడాన్ని కూడా చారిత్రాత్మకం అంటారేమోనని చురక




2

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు పథకానికి రాంరాం చెబుతారని కేసీఆర్ ముందే చెప్పారని, ఆయన చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా రైతుబంధు నిధులు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్గొండ క్లాక్ టవర్ క్రాస్ రోడ్స్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాడు నిజాం సర్కార్‌ను నిలదీసిన గడ్డ నల్గొండ అని అన్నారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ ఏం చేశారని అసెంబ్లీలో ఒక మంత్రి ప్రశ్నించారని, వరి ఉత్పత్తిలో ఈ జిల్లాను కేసీఆర్ నెంబర్ వన్‌గా చేశారని కేటీఆర్ తెలిపారు. రైతుబంధు కింద కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రూ.73 వేల కోట్లు ఇచ్చిందన్నారు. నల్గొండ బిడ్డలు జీవచ్ఛవాలుగా మారడానికి కారణం కాంగ్రెస్ పార్టీయే కారణమని విమర్శించారు. రైతుబంధు నిధులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందన్నారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చారని, అధికారంలోకి

# ఎన్నికల వేళ సీఎంకు ఉపశమనం..

**పిటిషన్‌ను రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది.**

**ఎంఐఎం అభ్యర్థికి కస్టడీ పెరోల్.. రోజుకు 2 లక్షల డిపాజిట్**

మొదటి పేజి తరువాయి

గత ఏడాది ఏప్రిల్‌లో అరవింద్ కేజ్రీవాల్ మంత్రివర్గంలో ఉన్న అతిషి బీజేపీపై ఆరోపణలు చేశారు. తనను, ఇతర ఆప్ నేతలను బీజేపీకి చెందిన కొందరు సంప్రదించినట్లు తెలిపారు. తమ పార్టీలోకి చేరాలని, లేదంటే నెలలోగా ఈడీ అరెస్టును ఎదుర్కోవలసి వస్తుందని వారు చెప్పినట్లు అతిషి ఆరోపించారు. దీనిపై ప్రవీణ్ శంకర్ కపూర్ కేసు వేశారు. బీజేపీపై అతిషి, ఆప్ నేతలు తప్పుడు ఆరోపణలు చేశారని, తమ ఆరోపణలకు తగిన సాక్ష్యాలు చూపించలేదని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చేవారం జరుగనున్న తరుణంలో రౌస్ ఎవెన్యూ కోర్టు ఇచ్చిన రూలింగ్ అటు ఆప్‌కు, ఇటు అతిషికి ఉపశమనం కలిగించిందని చెబుతున్నారు. కల్కాజీ నియోజకవర్గం నుంచి అతిషి రెండోసారి పోటీ చేస్తున్నారు. 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

# అప్పుడు కనబడలేదా ఆర్థిక భారం.. షర్మిల ఫైర్

మొదటి పేజి తరువాయి

ఇక శుభం కార్డు పడ్డట్లే .. చంద్రబాబు నిన్నటి ప్రజెంటేషన్ ఇందుకు నిదర్శనం అంటూ కామెంట్స్ చేశారు. నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలని నీతి సూక్తులు చెప్పారని విమర్శించారు. పథకాలు కావాలంటే ఆదాయం పెంచాలట.. మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టినట్లుంది చంద్రబాబు తీరు ఉందని అన్నారు. నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 లక్షల మంది అన్నదాతలను వంచించారని..80 లక్షల మంది విద్యార్థులకు ద్రోహం చేశారన్నారు. కోటిన్నర మంది మహిళలను మోసం చేశారని ఫైర్ అయ్యారు. 50 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుకున్నారని అన్నారు.పథకాలకు ఆర్థిక వెసులుబాటు లేదని, వైసీపీ ప్రభుత్వ ఆర్థిక విధ్వంసమే కారణమని, జగన్ ఆర్థిక ఘోరమే నిదర్శనమని చెప్పే బాబు.. ఎన్నికల్లో హామీలు ఇచ్చే ముందు తెలియదా ఈ ఆర్థిక విధ్వంసం, ఘోరం అన్ని ప్రశ్నించారు. “సూపర్ సిక్స్” పథకాల రూపకల్పనలో కనపడలేదా రాష్ట్ర ఆర్థిక భారం అని నిలదీశారు.

### రైతులకు శుభవార్త.. మళ్లీ ఖాతాల్లోకి డబ్బులు

రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే. కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామన్నది మీరే అని గుర్తుచేశారు. తీరా ఓట్లు పడ్డాక ఇచ్చిన హామీలపై మడతపేచీ పెట్టడం ఎంతవరకు సమంజసమని అడిగారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు పుట్టడం లేదని సాకులు వెతకడం మాని పథకాల అమలుపై దృష్టి పెట్టాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే తమరు.. రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోడీని పట్టుబట్టాలన్నారు. పథకాలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగాలన్నారు. నీతి ఆయోగ్ చెప్పినట్లుగా గత ఐదేళ్లల్ల వైసీపీ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకంపై వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదాయం ఏ కోటకు మళ్ళిందో తేల్చాలన్నారు. పథకాలకు కేంద్రం డబ్బులివ్వకపోతే వెంటనే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# ఏబీవీపై ఏపీ ప్రభుత్వం తాజా నిర్ణయం..

మొదటి పేజి తరువాయి

2020 ఫిబ్రవరి 2 నుంచి 2022 ఫిబ్రవరి 7 వరకూ మొదటి దఫా ఏబీవీని సస్పెండ్ చేసింది వైసీపీ ప్రభుత్వం. అలాగే రెండో విడతలో 2022 జూన్ 28 తేదీ నుంచి 2024 మే 30 తేదీ వరకూ మరోమారు సస్పెన్షన్ వేటు వేసింది. ఈ రెండు విడతల సస్పెన్షన్ కాలాన్ని విధులు నిర్వహించినట్టుగా పేర్కొంటూ క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఆ కాలానికి ఏబీవీకి చెల్లించాల్సిన మొత్తం వేతనాన్ని, అలవెన్సులను చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. సస్పెన్షన్ వేటు పడకపోతే ఎంత మొత్తం ఇవ్వాలో ఆ మేరకు చెల్లించాల్సిందిగా ఏపీ ప్రభుత్వం ఆర్డర్స్ పాస్ చేసింది.

### అప్పుడు కనబడలేదా ఆర్థిక భారం.. షర్మిల ఫైర్

కాగా.. ఇటీవలే ఏబీవీపై నమోదైన అభియోగాలను వెనక్కు తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇంటెలిజెన్స్ ఏడీజీగా ఉన్న సమయంలో నిబంధనల విరుద్ధంగా ఇజ్రాయెల్ నుంచి నిఘా పరికరాల కొనుగోలులో అక్రమాలకు పాల్పడ్డారంటూ ఏబీ వెంకటేశ్వరరావుపై గత వైసీపీ ప్రభుత్వం ఆరోపించింది. అనంతరం ఆయనపై రెండు దఫాలుగా సస్పెన్షన్ వేటు వేసింది అప్పటి వైసీపీ ప్రభుత్వం. కుమారుడి కంపెనీని అడ్డుపెట్టుకుని నిఘా పరికరాలు కొనుగోలు చేసి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారంటూ గత ప్రభుత్వం స్పష్టం చేసింది. రెండు సార్లు సస్పెన్షన్‌కు గురైన ఏబీవీ.. ఆ రెండు సార్లు తనకు జీతం ఇవ్వాలని అభ్యర్థనలు పెట్టినప్పటికీ అప్పటి ప్రభుత్వం తిరస్కరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏబీవీపై గత ప్రభుత్వం రెండు సార్లు విధించిన సస్పెన్షన్‌ను తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయన పదవి విరమణ చేసిన నేపథ్యంలో ఏబీ వెంకటేశ్వరరావుపై తదుపరి చర్యలు తీసుకోలేమని కూటమి ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఆయనపై తదుపరి చర్యలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ ప్రభుత్వం.

# జగన్ పాలనలో వైఫల్యాలు..
# మంత్రి కందుల దుర్గేష్ హాట్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో జరగాల్సిన అంశాలపై జలవనరులు, వ్యవసాయం, నగర అభివృద్ధిపై సమీక్ష చేశామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు పగడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. రాజధాని జిల్లాలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉండటం జిల్లా అభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. రైతుకు సంపూర్ణ సహకారం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయని చెప్పారు. కౌలు రైతులకు కావాల్సిన రుణసదుపాయలపై బ్యాంకర్లతో మాట్లాడామని అన్నారు. ప్రభుత్వంలో మూడు ప్రధాన పార్టీలు కలిసి సమష్టిగా పనిచేస్తున్నాయన్నారు. గుంటూరు నగర అభివృద్ధిపై కూడా కొన్ని సమస్యలు చర్చకు వచ్చాయని.. వాటిపై కూడా దృష్టి పెట్టి త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

### దావోస్ పర్యటన ద్వారా భారీ ఒప్పందాలు కుదిరాయన్న సీఎం

దావోస్ వెళ్లామన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామన్నారు. దావోస్ ద్వారా దాదాపు రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు.

# నల్గొండ రైతు మహాధర్నాలో కేటీఆర్

మొదటి పేజి తరువాయి

వచ్చాక ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ హామీలపై గ్రామ సభల్లో ప్రజలు నిలదీస్తుంటే పాలకుల వద్ద సమాధానం లేదని కేటీఆర్ విమర్శించారు. రూ.49 వేల కోట్లలో పావు వంతు రుణమాఫీ కూడా కాలేదన్నారు. రైతుబంధు రూ.15 వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, ఆఖరుకు రూ.12 వేలు ఇవ్వాలని నిర్మయించారని మండిపడ్డారు. ఇలా మోసం చేయడాన్ని కూడా చారిత్రాత్మకమే అంటారేమో అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుకు... రైతు భరోసాకు... కులగణనకు... ఇలా అన్నింటికి దరఖాస్తులు అని చెబుతున్నారని, ప్రస్తుతం రాష్ట్రంలో ఎవరైనా సంతోషంగా ఉన్నారా అంటే అది జిరాక్స్ సెంటర్ల వాళ్లు మాత్రమేనని వ్యంగ్యంగా అన్నారు.

# జగన్ నాడు నేడు.. అసలు రహస్యం చెప్పిన కేంద్రం

మొదటి పేజి తరువాయి

2024 నాటికి అది 61.8 శాతానికి పడి పోయిందని సోదాహరణగా విపులీకరించింది. ఇక15 - 16



ఏళ్ల పిల్లలు స్కూలు నమోదు శాతం సైతం 2018లో 9 శాతం నుంచి 2024లో 1.3 శాతానికి తగ్గిందని స్పష్టం చేసింది. అలాగే మూడో తరగతి చదివే పిల్లల్లో రెండో తరగతి టెక్స్ బుక్ చదివే సామర్థ్యం ఉన్న వారు 2018లో 22.4 శాతం ఉంటే.. 2022లో అది10.4 శాతానికి పడిపోగా.. 2024లో మళ్లీ అది 15.7 శాతంగా నమోదైందని నివేదిక తెలిపింది. ఐదో తరగతి చదివే పిల్లల్లో రెండో తరగతి పుస్తకాలు చదివే సామర్థ్యం 2018లో 59.7 శాతం ఉండగా.. 2022లో అది 36.4 శాతానికి దిగజారిపోయిందని..అయితే అది 2024లో 37.7 శాతంగా ఉన్నట్లు పేర్కొన్న సదరు నివేదిక గణాంకాలతో సహా విశదీకరించింది.

### బీజేపీ విజయం కోసం హస్తినకు చంద్రబాబు.. ఆ నియోజకవర్గాల్లో చక్రం తిప్పనున్న సీఎం

అదే విధంగా ఐదో తరగతి చదివే విద్యార్థుల్లో బాగాహారం చేయగలిగిన వారు 2018లో 39.3 శాతం మంది ఉండగా.. అది 2022లో 29.6 శాతంగా ఉందని... అదే విధంగా 2024లో 36.2 శాతానికి తగ్గిపోయిందని పేర్కొంది. మరోవైపు ఎనిమిదో తరగతి విద్యార్థుల్లో కనీసం రెండో తరగతి పుస్తకాలు చదవగలిగే వారు 2018లో 78.2 శాతం నుంచి 2022లో 66.4 శాతానికి.. 2024లో 56.2 శాతానికి పడిపోయిందంటూ పలు విషయాలు ఈ నివేదికగా ద్వారా బహిర్గతం చేసింది.

# నామినేటెడ్ పదవులు.. నేతలకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

మొదటి పేజి తరువాయి

మెరుగు పరుచు కుంటూ పని చేయాలని నిర్దేశించారు. ఏడు నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామని.. ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని... ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని ఆదేశించారు. గత 5 ఏళ్లు కార్యకర్తలు తిరుగులేని పోరాటం చేశారని.. వారి కష్టం ఫలితమే మొన్నటి ఎన్నికల విజయమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను ఎప్పుడూ గౌరవించుకోవాలని... ఎన్నికలు అయిపోయాయి తాను ఎమ్మెల్యే, ఎంపి అయిపోయాను అని ఎవరూ భావించవద్దన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### అందులో మెంబర్‌గా ఉండాల్సిందే...

వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ (క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్) విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. పదవులు పొందే ప్రతి ఒక్కళ్లు పార్టీ స్ట్రక్చర్ అయిన క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్‌లో ఉండాలని... అలాంటి వారినే పదవుల కోసం నాయకులు సిఫారసు చేయాలని వెల్లడించారు. ఏ స్థాయి వారు అయినా క్యూబ్స్‌లో మెంబర్‌గా ఉండాలన్నారు. 214 మార్కెట్ కమిటీలు ఉన్నాయని 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని..



రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామని చెప్పారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు పూర్తి చేస్తామని తెలిపారు. పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని.. దాని ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని సీఎం అన్నారు.

### ఆ బాధ్యత ఎమ్మెల్యేలదే...

మెంబర్‌షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం

ఇస్తామన్నారు. మంత్రులు.. జిల్లాల్లో ఎమ్మెల్యేలతో కూర్చుని పార్టీ అంశాలపై చర్చించాలని.. సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. నరేగా పెండింగ్ బిల్లులు చెల్లించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పని చేయాలన్నారు. ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే... ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పని చేసిన వారిని నేతలు ప్రోత్సహించాలని అన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే అని స్పష్టం చేశారు.

ప్రజల్లో సంతృప్తి ఉండాలని.. భవిష్యత్‌పై నమ్మకం, భరోసా కలగాలని ఇదే కూటమి ప్రభుత్వ విధానమన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏం చేస్తామని... భవిష్యత్ లో ఏం ఇస్తాం అనేది ప్రజలకు పార్టీ నేతలు వివరించాలన్నారు. పథకాలన్నీ ఇస్తామని... వైసీపీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాని నేతలకు తెలియజేశారు. ఇప్పటికే వ్యవస్థలను గాడిలో పెట్టామని... రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# హైడ్రాకు ఫిర్యాదులు.. మాజీ ఎమ్మెల్యే ఫెన్సింగ్ నేలమట్టం..

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన వెంటనే హైడ్రా స్పందిస్తూ... వాటిని కూల్చివేసే పనిలో పడుతోంది. ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుట్టేలా చేస్తోంది హైడ్రా. తాజాగా అమీన్ పూర్‌లో మరోసారి కూల్చివేతలు చేపట్టింది హైడ్రా. అమీన్ పూర్ పద్మావతి లేఅవుట్‌లో అక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను మంగళవారం ఉదయం హైడ్రా అధికారులు తొలగించేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా కూల్చివేసింది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి చెందిన ప్రహరీ గోడను గతంలో అధికారులు కూల్చివేశారు. అయితే తిరిగి మరోసారి అక్కడ ఫెన్సింగ్‌ను నిర్మించారు. దీనిపై ఐలాపూర్ రాజగోపాల్ నగర్, బందంకొమ్ము ప్రాంతాల్లో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు మరోసారి ఫెన్సింగ్‌ను కూల్చివేశారు. అమీన్ పూర్ చెరువు కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అక్రమాలపై వచ్చిన పలు ఫిర్యాదుల ఆధారంగా హైడ్రా అధికారులు విచారణ చేపట్టారు. ఆక్రమణ జరిగినట్లు తేలడంతో కూల్చివేతకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. దీంతో వెంటనే హైడ్రా బుల్డోజర్లు అక్కడకు చేరకుని కూల్చివేతలు జరిపాయి.

సంచలనం సృష్టిస్తున్న పీటర్ గొల్లపల్లి ఆత్మహత్య..

కొన్నేళ్లుగా పోరాటం...

అమీన్ పూర్ పెద్ద చెరువుకు అనుకుని ఉన్న పద్మావతి నగర్ లేఅవుట్ ఆక్రమణకు గురైంది. 193, 194, 323 సర్వే నెంబర్లో 24






ఎకరాల్లో పద్మావతి లే అవుట్ విస్తరించి ఉంది. రాజకీయ పలుకుబడితో లే అవుట్‌ను కబ్జా చేసి చుట్టూ ప్రహరీ నిర్మించారు కబ్జా దారులు. ఏపీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు కబ్జాకు పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారుగా 2006 నుంచి ఈ అంశంపై బాధితులు పోరాడుతున్నారు. ఏళ్లుగా స్థానికంగా ఎవరు పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 294 ప్లాట్స్‌తో పద్మావతి నగర్ లే అవుట్ ఏర్పాటు చేశారు. గత నాలుగు నెలల క్రితం మొదటగా హైడ్రాను బాధితులు ఆశ్రయించారు. సర్వే చేసి మూడు

నెలల క్రితం చుట్టూ నిర్మించిన గోడను హైడ్రా కూల్చివేసింది. అయితే హైడ్రా కూల్చివేతల తరువాత కొద్ది రోజులకే ఐరన్ ఫెన్సింగ్‌కు కబ్జా దారులు వేశారు. దీనిపై మరోసారి హైడ్రా ప్రజావాణిలో బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుతో హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. గతంలో కూడా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. అమీన్‌పూర్‌లో అక్రమ నిర్మాణాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా.. వాటిని కూల్చివేసింది. వందనపురి కాలనీ సర్వేనెంబర్ 848లో రోడ్డున ఆక్రమించి నిర్మించిన ఇళ్లను హైడ్రా కూల్చివేసింది. ఇళ్ల నిర్మాణంపై ఫిర్యాదులు అందడంతో వెంటనే స్పందించిన హైడ్రా... అక్కడకు చేరుకుని ఇంటిని ప్రొక్లైనర్ల సహాయంతో నేటమట్టం చేసింది. భారీ బందోబస్తు నడుమ హైడ్రా కూల్చివేతలు చేసింది. హైడ్రా కూల్చివేతలపై వందనపురి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. చాలా కాలంగా అక్రమ ఇళ్ల నిర్మాణంపై పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధకారులు ఎవరూ పట్టించుకోలేదని.. చివరకు హైడ్రాకు ఫిర్యాదు చేసిన రోజుల వ్యవధిల్లోనే అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# దావోస్ పర్యటనపై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



ఆ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఈ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ఇది భవిష్యత్‌లో మన సాంకేతికను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

పైశాచిక ఆనందం పొందారు..

“విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలనేది మా ప్రయత్నం. వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు. మేం విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారు. ఇతర రాష్ట్రాల కంటే గొప్పగా పెట్టుబడులు సాధించాం. అసూయతోనే మమ్మల్ని అభినందించడం లేదు. భారీ పెట్టుబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉంది. ప్రతిపక్షంలో ఓ నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారు. చాలా సంస్థలు మన పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ఈస్థాయిలో పెట్టుబడులు రాలేదనే అక్కసుతో ఉన్నారు. ఎనర్జీ పాలసీతోనే తెలంగాణలో పెట్టుబడులు పెరిగాయి. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లాం. ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబుడులపై ఒప్పందాలు చేసుకున్నాం. తెలంగాణలో పెట్టుబడులపై కొందరు దుష్ప్రచారం చేశారు. కానీ ఇన్వెస్టర్లు మాపై పూర్తి విశ్వాసం ఉంచారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులతో... వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారు. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఇదో అద్భుత పరిణామం” అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణకు భారీగా పెట్టుబడులు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రజలు, యువతకు మేలు చేయాలనేదే తమ ప్రభుత్వ ఆలోచన అని చెప్పారు. ఎన్ని విమర్శలు చేసినా సలహా లాగే తీసుకున్నామన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని నిర్ణయించామని అన్నారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ జరిగేలా ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. స్విట్జర్లాండ్‌కు చెందిన , మల్టీవాక్ గ్రూప్‌తో ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. దావోస్ పర్యటనలో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని ఉద్ఘాటించారు. వన్ ట్రిలియన్ ఎకానమీ దిశగా అడుగుపడిందని చెప్పారు. మూసీ పునరుజ్జీవం, యువతకు ఉపాధిపై దృష్టిపెట్టామని తెలిపారు. మూసీని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తామన్నారు. హైదరాబాద్ అంటేనే .. బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# మన హైదరాబాద్‌కు విలువైన మొక్కలను తీసుకువచ్చారు: చిరంజీవి

మొదటి పేజి తరువాయి

కానీ రాందేవ్ రావు ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ఏర్పాటు చేశారని మెగాస్టార్ చిరంజీవి కొనియాడారు. హైదరాబాద్‌కు విలువైన మొక్కలను తీసుకువచ్చారన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో 150 ఎకరాల్లో రాందేవ్ రావు ఈ పార్కును ఏర్పాటు చేశారు. ఇందులో 25 వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్నారు. ఈ పార్కులో రూ.1 లక్ష నుంచి రూ.3.5 కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలు ఉన్నాయి. పలువురు ప్రముఖులు ఇక్కడి మొక్కలను కొనుగోలు చేశారు. రాందేవ్ రావు ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్‌పీరియంను తీర్చిదిద్దారు. రాక్ గార్డెన్, 1500 మంది కూర్చునేలా యాంపీ థియేటర్ తదితరాలను ఏర్పాటు చేశారు. ఈ పార్కును ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగాస్టార్ మాట్లాడుతూ... పొద్దుటూరు ప్రదేశం తనకు ముందే తెలుసన్నారు. తాను ఇల్లు కట్టుకున్నప్పుడు రాందేవ్ తనకు కొన్ని మొక్కలు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. మా ఇంట్లో పెంచుకుంటున్న ఆ మొక్కలను చూస్తే తనకు ఎంతో ఆహ్లాదకరంగా అనిపిస్తుందన్నారు. హైదరాబాద్‌కు ఇలాంటి మొక్కలను తీసుకురావడం అభినందనీయమన్నారు. రాందేవ్ తనకు వ్యాపారవేత్తలా కాకుండా కళాకారుడిలా కనిపించాడని కితాబునిచ్చారు. “రాందేవ్‌తో నా పరిచయం ఇప్పటిది కాదు. ఈ ఎక్స్‌పీరియం పార్కుని మీ అందరి కంటే ముందుగా నేను చూశాను. 2000వ సంవత్సరంలోనే దీని గురించి రాందేవ్ నాతో పంచుకున్నారు. 2002 నుంచి నేను కూడా రాందేవ్ వద్ద నుంచి మొక్కల్ని తెప్పించుకుంటూనే ఉన్నాను. మా ఇంట్లో ఉండే అనేక రకాల మొక్కలు, చెట్లు రాందేవ్ వద్ద నుంచి వచ్చినవే. రాందేవ్ ఓ వ్యాపారవేత్తగా ఎప్పుడూ ఆలోచించరు. పర్యావరణం, ప్రకృతి గురించి ఆలోచిస్తుంటారు. ఈ 150 ఎకరాలను వాణిజ్యంగానూ వాడుకోవచ్చు. కానీ ఆయన ఈ 25 ఏళ్లుగా రకరకాల మొక్కల్ని, వివిధ దేశాల నుంచి కొత్త జాతి మొక్కల్ని ఇక్కడకు తీసుకొచ్చి ఈ పార్కుని నిర్మించారు. ఈ రకంగా రాం దేవ్ ఓ మంచి ఆర్టిస్ట్ అని చెప్పుకోవచ్చు. ఈ ఎక్స్‌పీరియం పార్కుని చూసి నేను, గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు షాక్ అయ్యాం. ఇంత అద్భుతంగా





ఉన్న ఈ పార్కుని చూసి షూటింగ్‌కు ఇస్తారా? అని రాందేవ్‌ను అడిగాను. ఫస్ట్ షూటింగ్ చేసేది నా సినిమానే అయితే ఇస్తామని అన్నారు. కానీ ఈ ఎండలో నేను ఇక్కడ హీరోయిన్‌తో స్టెప్పులు వేయడం అంటే కాస్త కష్టమే. వర్షాకాలం తరువాత ఇక్కడ మరింత పచ్చదనం వస్తుంది. ఆ టైంలో షూటింగ్ చేస్తే అద్భుతంగా ఉంటుంది. వెడ్డింగ్, రిసెప్షన్, ఇతర కార్యక్రమాలకు ఈ చోటు అనువైనదిగా ఉంటుంది. దేశవిదేశాల్లో ఉండే ఎన్నో అరుదైన జాతి మొక్కల్ని ఒక చోటకు చేర్చి ఇంత అద్భుతమైన పార్కుని రాం దేవ్ నిర్మించారు. ఇలాంటి మహోత్తర కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి గారు రావడం అభినందనీయం. ఆయన ఎంత బిజీగా ఉన్నా కూడా ఇలాంటి ప్రకృతి, పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలకు రావడం ఆనందంగా ఉంది” అని చిరంజీవి వివరించారు. ఇలాంటి ప్రదేశానికి ప్రభుత్వం నుంచి కూడా సహకారం ఉండాలన్నారు. ఈ పార్క్ మంచి పర్యాటక ప్రాంతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జీవో 117 సవరణలలో అసంబద్ధాలను తొలగించాలి



రణస్థలం (కదిలించే వార్త) జనవరి 28:డిఈఓకు ఎస్టీయు నాయకులు వినతి జీవో 117 సవరణలలో లోపాలను సవరించాలని అంతవరకూ విద్యార్థుల మ్యాపింగ్ ఆపాలని జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యకు ఎస్ టి యు సంఘ నేతలు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్వీ రమణ మూర్తి, జి రమణ లు వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా వారు మన జిల్లాలో 1వ తరగతిలోనూ, రెండో తరగతిలో గాని ఒకటి రెండు తరగతులు కలిపి గాని అసలు పిల్లలే పూర్తిగా లేని పాఠశాలలు కూడా ఉన్నాయని వాటి నుండి 3,4,5 తరగతుల పిల్లలను సమీప పాఠశాలలో మ్యాపింగ్ చేయడం వల్ల ఆయా పాఠశాలలు జూన్ నాటికే పూర్తిగా మూసి వేయవలసి వస్తుందన్నారు. 45 రోల్ దాటిన ప్రతి ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలల గా మార్చాలని మోడల్ ప్రైమరీ కాని వాటిని యథావిధిగా కొనసాగించాలని రోల్ 10 పైబడిన ఏకోపాధ్యాయ పాఠశాలలో విద్యా వాలంటీర్లను నియమించాలని వినతి పత్రాంద్వారా కోరారు. ఆరు,ఏడు, ఎనిమిది తరగతిలలో 50 మంది పైబడి రోల్ ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలగా ఉన్నతీకరించాలని ఉన్నతీకరణ కాకుండా మిగిలిన ప్రాథమికోన్నత పాఠశాలలను పాత పద్ధతిలో కొనసాగించాలని కోరారు. ఉన్నత పాఠశాలలలో జీవో 53ప్రకారం రోల్ ప్రాతిపదికన పోస్టులు ఉండాలని,రెండు మీడియంలుండాలని, హైస్కూల్ ప్లస్ లను కొనసాగించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి విన్నవించారు. తర్వాత ఎస్టీయు రూపొందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్ ను డీఈఓ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్. సన్యాసిరావు,జి.శ్రీనివాసరావు, బి.శ్రీధర్, ఎం. తేజేశ్వరరావు, ఎన్. లక్ష్మణరావు డివిఎన్ పట్నాయక్, కె.తేశ్వరరావు, సిహెచ్ జగన్ తదితరలు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల ధర్నా కరపత్రం విడుదల సిఐటీయు కార్యదర్శి బొట్ల చక్రపాణి



పరకాల (కదిలించే వార్త) జనవరి 28: రాష్ట్ర వ్యాప్తంగా హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫిబ్రవరి1న జరుగు ధర్నా జయప్రదం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటీయు కార్యదర్శి బొట్ల చక్రపాణి హమాలీ కార్మికులకు పిలుపునిచ్చారు. పరకాలలో హమాలీ కార్మికులతో ధర్నా కరపత్రం విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూజిల్లాలో ఉన్న సిమెంట్, ఐరన్, వ్యవసాయ మార్కెట్, ఐకెపి, కూరగాయలు తదితర హమాలీ కార్మికులు ఏళ్ల తరబడి పనిచేస్తు, ఎలాంటి హక్కులు లేకుండా, రోజుకు 10 నుండి 12 గం?లు పనిచేస్తున్నారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వలన శరీరం బండ బారిపోతుందాని నడుములు వంగిపోయి, నరాలు సచ్చుబడి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుమ్ము, దూలి, గాలి, వెలుతురు లేకుండా పని చేయడం ఫలితంగా ఊపిరితిత్తుల జబ్బుల భారీన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీరు పనిచేసి క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది గాయాలపాలై కాళ్లు, చేతులు విరిగి మంచాలకు పరిమితమైన హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. వీరు చేసే పనిద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు వస్తున్నాయి. కాని వీరి సంక్షేమాన్ని మాత్రం పాలకులు విస్మరిస్తున్నాని విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు వీరి కొసం భవన నిర్మాణ కార్మికుల తరహా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వీరి సంక్షేమం కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు. 50 సం?లు పైబడిన హమలీ కార్మికులకు రూ.10వేల పెన్షన్ ప్రతినెల ఇవ్వాలని హమాలీ కార్మికులు మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియ ఇచ్చి, వారి కుటుంబాన్ని అదుకోవాలని, హమాలి కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాలో హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిల్నునిచ్చారు. ఇట్టి సమావేశంలో నాయకులు ఆదాం, మోహన్ , కమల్ , సాంబయ్య, మల్లేశం, నర్సయ్య , రాజు రామ్మూర్తి , రమేష్ సదయ్య తదితరులు పాల్గొన్నారు

# కల్లుమడి సుంకులమ్మ దేవర మహోత్సవానికి హాజరైన తెలుగుదేశం నాయకులు



కల్లుమడి (కదిలించే వార్త) జనవరి 28:సింగనమల మండలం కల్లుమడి సుంకులమ్మ దేవర మహోత్సవ కార్యక్రమానికి కల్లుమడి గ్రామ తెలుగుదేశం నాయకులు ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ చిట్టి నాయుడు శశిధర్ నాయుడు ఆహ్వానం మేరకు సింగనమల నియోజకవర్గం ద్వి సభ్య



కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి లాయర్ ఈశ్వర్ రెడ్డి చితంబరిదొర నిదనవాడ చంద్రాయుడు శిదానంద నాయుడు గుర్రం లక్ష్మీనారాయణ దండు విజయ్ కుమార్ తరిమెలపెద్దిరెడ్డి ఇల్లూరు సుంక వడ్ల రాము సుధాకర్ రెడ్డి దేగల శ్రీనివాసులు మాజీ ఎంపీటీసీ చినరాయుడు ఓబుళపతి మల్లికార్జున శివయ్య కుళ్లాయప్ప లక్ష్మయ్య వడ్డే రామాంజనేయులు ఎర్రిస్వామి ఓబిలేసు గండే క్రిష్ణమూర్తి బల్ రెడ్డి మౌలాలి కొయ్యగూర పెద్దన్న దేగల కిరణ్ దేగల హరీష్ డీలర్ చెన్నయ్య తదితరులు దేవర కార్యక్రమానికి తెలుగుదేశం సీనియర్ నాయకులు తెలుగుదేశం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ప్లాప్ వైయస్ఆర్ సి పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎంపీటీసీ కటిక చంద్రశేఖర్.



వేంపల్లి (కదిలించే వార్త) జనవరి 28: కూటమి ప్రభుత్వం ఇచ్చిన 'సూపర్ సిక్స్ పథకాల హామీలకు ఇక శుభం కార్డు పడ్డట్లే అనీ చంద్రబాబు గారి నిన్నటి ప్రజెంటేషన్ ఇందుకు నిదర్శనం అని నీతి ఆయోగ్ రిపోర్ట్ ముందుపెట్టి, డబ్బులుంటేనే పథకాలని నీతి సూక్తులు చెప్పారు పథకాలు కావాలంటే ఆదాయం పెంచాలట మోకాలికి బోడి గుండుకు ముడిపెట్టినట్లుంది చంద్రబాబు గారి తీరు అని నమ్మి అధికారం ఇస్తే రాష్ట్ర ప్రజలను ఘోరంగా మోసం చేశారు 50 లక్షల మంది అన్నదాతలను వంచించారు 80 లక్షల మంది విద్యార్థులకు ద్రోహం చేశారు కోటిన్నర మంది మహిళలను మోసం చేశారు 50 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుకున్నారు ఎన్నికల్లో హామీలు ఇచ్చే ముందు తెలియదా ఈ ఆర్థిక విధ్వంసం, ఘోరం. సూపర్ సిక్స్' పథకాల రూపకల్పనలో కనపడలేదా రాష్ట్ర ఆర్థిక భారం రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే కదా చంద్రబాబు కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామన్నది మీరు కదా తీరా ఓట్లు పడ్డాక ఇచ్చిన హామీలపై మడత వేసి పెట్టడం ఎంతవరకు సమంజసం రాష్ట్రం అప్పుల్లో ఉందని, అప్పులు పుట్టడం లేదని సాకులు వెతకడం మాని పథకాల అమలుపై దృష్టి పెట్టండి కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే మీరు రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోడీని పట్టుబట్టండి పథకాలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగండి పథకాలకు కేంద్రం డబ్బులివ్వకపోతే వెంటనే బీజేపీకి ఇచ్చిన మద్దతు ఉపసంహరించుకోండి ఇచ్చిన హామీలను 95% అమలు చైసిన దమ్మున్న ప్రభుత్వం వైస్సార్సీపీ దేశ చరిత్రలో 95% ఇచ్చిన హామీలను అమలు చేసిన లిదమ్మున్నలి మగాడు జగన్ మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్ సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంపీటీసీ కటిక చంద్ర శేఖర్ కూటమి ప్రభుత్వంపై హెద్దేవా చేశాడు

# ప్లీనరీ సమావేశాలు విజయవంతం చేయండి



వేంపల్లి .(కదిలించే వార్త) జనవరి 28: జనసేన పార్టీ రాజంపేట పార్లమెం ట్ సమన్వయకర్త వెల్లటూరు శ్రీనివాసరాజును మంగళవారం పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ కడప విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలపై ఆయనతో చర్చించారు. , మార్చి 12,13,14, తేదీల్లో మూడు రోజుల పాటు పీఠాపురంలో జరుగు ప్లీనరీ సమావేశాల గురించి కూడా చర్చించారు. అధిష్టానం ఆదేశాల మేరకు అందరూ పని చేయాలని సూచించారు. ప్లీనరీకి సంబందించి కార్యకర్తలు, అభిమానులను భారీగా సమీకరించి విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని శ్రీనివాసరాజు సూచించారు. కార్యక్రమంలో పులివెందుల, వేంపల్లె జనసేన నాయకులు నాగ మల్లికార్జున, మైదుకూరు జనసేన నాయకుడు నాయకుడు లక్ష్మీ భరత్, గోపికృష్ణ పాల్గొన్నారు.

# మండల సమావేశానికి అధికారులు డుమ్మా

## తూతూమంత్రంగా సాగిన చర్చ



వేంపల్లె . (కదిలించే వార్త) జనవరి 28: ప్రజా సమస్యలతో పాటు ప్రభుత్వం అమలు చేసే పథకాలు అమలుపై జరిగే సమీక్షా సమావేశానికి కొందరు మండల స్థాయి అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో ప్రజాప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే అధికారులు లేక పోవడంతో తూతూ మంత్రంగా మండల సమావేశం జరిగింది. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సభా భవనంలో మండల ఉపాధ్యక్షులు రమణమ్మ, మేహరాజ్ ల ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. వేంపల్లెలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని ఎంపిటిసిలు పద్మా జయలక్ష్మి దేవి, బ్రహ్మయ్య, హబిబుల్లా, మణి గోపాల్ రెడ్డి, కటిక చంద్రశేఖర్, భారతిలు అధికారులపై మండిపడ్డారు. పాపాఘ్ని నది నుండి ప్రజలకు త్రాగునీరు అందించడంలో కూడ అధికారులు విఫలమయ్యారని సభ్యులు ఆరోపించారు. వేంపల్లెలో ఎక్కడ చూసిన మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తున్నదని తెలిపారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తను తొలగించే పనులు చేయక పోవడంతో పారిశుధ్యం అధ్వానం మారిందని అన్నారు. పారిశుధ్యం, తాగునీరు సరఫరాపై చర్చించేందుకు ఎంపిటిసి సభ్యులకు పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని ఎంపిడిఓ కుళాయమ్మ చెప్పారు. మండల సమావేశంలో సమస్యలపై జరిగే చర్చలను ప్రజలకు తెలియ జేసేంది విలేకరులని అలాంటి విలేకరులను ముందస్తు సమాచారాన్ని ఎందుకు అధికారులు ఇవ్వలేదని ఎంపిడిఓను ఎంపిటిసి కటిక చంద్ర శేఖర్ ప్రశ్నించారు. 3నెలలకు ఒక్క సారి జరిగే సమావేశానికి కూడ విలేకరులకు సమాచారం ఇవ్వక పోవడం మంచి పద్ధతి కాదన్నారు. విలేకరులకు సమాచారం ఇవ్వక పోవడం ఏమిటని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కూడ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. గతంలో లాగ సిబ్బంది విలేకరులకు సమాచారం ఇస్తారని అనుకొన్నానని అయితే సిబ్బందిలో సమన్వయ లోపం వలన సమాచారం ఇవ్వాలేక పోయినట్లు ఎంపిడిఓ కుళాయమ్మ సమాధానం ఇచ్చారు. ఇక నుండి ఇలాంటిది జరగకుండా విలేకరులకు సమాచారం ఇస్తానని చెప్పారు. పులివెందుల రోడ్డులోని గుట్ట సమీపంలో నిర్మించిన ఏకలయ్య కాలనీల్లో ఎక్కువ మంది యానాదులు నివాసం ఉన్నారని అలాంటి కాలనీలో త్రాగునీటి సమస్య ఉందని ఎంపిటిసి గోగుల కోండయ్య అధికారులు దృష్టికి తెచ్చారు. అలాగే ఏకలయ్య కాలనీలో వీధి లైట్లు కూడ లేవని కాబట్టి త్రాగునీటి సమస్య తీర్చడంతో పాటు వీధి లైట్లు కూడ వేయాలని కోరారు. గతంలో జరిగిన సమావేశంలో ఎన్నో సార్లు సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చిన ఒక సమస్య కూడ పరిష్కారం కాలేదని పలువురు సభ్యులు చెప్పారు. సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి కోరారు. విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా ప్రజా సేవా కోసం అధికారులు పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ హరినాథ్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ సునీత, అగ్రికల్చర్ ఎఓ రాజేంద్రప్రసాద్, ఇఓపిఆర్డి మల్లికార్జున రెడ్డి, హౌసింగ్ ఏఈ యోగిశ్వరరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కుంగి పోయింది

## ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ద్రోహి చంద్రబాబు నాయుడు

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన ధీరుడు జగన్మోహన్ రెడ్డి

## ఎంపీ అవినాష్ రెడ్డి




లింగాల (కదిలించే వార్త) జనవరి 28: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ద్రోహి చంద్రబాబు నాయుడు అని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన ధీరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, కూటమి ప్రభుత్వం 8 నెలలోనే కృంగిపోయిందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారంలింగాల మండలం చిన్న కుడాల గ్రామంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగాఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వస్తే బాబుసురిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలు నమ్మించి మోసం చేశారన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో పథకాలు పెట్టఆ పథకాలు నెరవేర్చలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఏడాదికి 18000 రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మబడి వస్తుందని ఎన్నికలకు ముందు చెప్పిన బాబు ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పై చంద్రబాబు నాయుడు ఏ పథకము చేయలేము అని స్పష్టం చేయడం జరిగిందన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేటప్పుడు చంద్రబాబు నాయుడు చేసిన అప్పు 5 లక్షల కోట్లు అప్పు ఉంది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసే నాటికి కేవలం 100 కోట్లు బడ్జెట్లో మాత్రమే అయినా జగన్మోహన్ రెడ్డి చెప్పిన హామీలన్నీ కోవిడ్ టైంలో కూడా సాకులు చెప్పకుండా ప్రజలకు చెప్పిన హామీలు నెరవేర్చారన్నారు. చంద్రబాబు పూర్తి కోమన్నోతల,ఎగువపల్లి,దిగువపల్లి, మురారి చింతల, గుణగణపల్లి, ఇవాళ ఈ గ్రామాలన్నీ నీటి కోసము తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచ్చలవిడిగా జూదాలు ఎక్కువైపోయి దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ కాయలు కూడా దొంగలించే పరిస్థితికి దొంగలు చేరుకున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు జూదలాడిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. జూదంలో డబ్బులు పోగొట్టుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. టిడిపి అధికారం వచ్చింది కేవలం ముగ్గురాయి దొంగతనం చేయడానికి, జూదాల ఆడించుకోవడానికి వైకాపా నాయకులు పోయిన దౌర్జన్యాలు చేయడానికి ప్రభుత్వం వచ్చినట్టుందన్నారు. సింహాద్రిపురంలో కేవలం ఐదు శాతం పనులు మాత్రమే పాఠశాలలో మిగిలిపోతే వాటిని కూడా వేసేందుకు ఎనిమిది మాసాలు పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బాబు రెడ్డి, రమేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దామోదర్ రెడ్డి,తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం

## ఇచ్చిన హామీలను నెరవేర్చిన మగ ధీరుడు జగన్మోహన్ రెడ్డి

## జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి




లింగాల (కదిలించే వార్త) జనవరి 28: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ద్రోహి చంద్రబాబు నాయుడు అని, ఇచ్చిన హామీలను నెరవేర్చిన ధీరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, కూటమి ప్రభుత్వం 8 నెలలోనే కృంగిపోయిందని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. మంగళవారంలింగాల మండలం చిన్న కుడాల గ్రామంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగాఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వస్తే బాబుసురిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలు నమ్మించి మోసం చేశారన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో పథకాలు పెట్ట ఆ పథకాలు నెరవేర్చలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఏడాదికి 18000 రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేని ప్రభుత్వం కోటం ప్రభుత్వం అన్నారు . ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మబడి వస్తుందని ఎన్నికలకు ముందు చెప్పిన బాబు ఇప్పుడు ఎందుకు ఇవ్వలేక పోతున్నారని ఆయన ప్రశ్నించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పై చంద్రబాబు నాయుడు ఏ పథకము చేయలేము అని స్పష్టం చేయడం జరిగిందన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేటప్పుడు చంద్రబాబు నాయుడు చేసిన అప్పు 5 లక్షల కోట్లు అప్పు ఉంది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసే నాటికి కేవలం 100 కోట్లు బడ్జెట్లో మాత్రమే అయినా జగన్మోహన్ రెడ్డి చెప్పిన హామీలన్నీ కోవిడ్ టైంలో కూడా సాకులు చెప్పకుండా ప్రజలకు చెప్పిన హామీలు నెరవే ర్చారన్నారు. అలాగే తాతిరెడ్డిపల్లి, కోమన్నోతల, ఎగువపల్లి, దిగువపల్లి, మురారి చింతల, గుణగణపల్లి, ఈ కొండవార గ్రామాలన్నీ నీటి కోసము తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంత రైతులు ఎక్కువ అరటి సాగు చేసేవారు ఆ రైతులకు ఈ టైంలోనే నీరు తోటలకు ఎక్కువ అవసరం ఈ టైంలో నీరు విడువక పోతే బోర్లు అడగండి పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచ్చలవిడిగా జూదాలు ఎక్కువైపోయి దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ పగులగొట్టి కాయలు కూడా దొంగలించే పరిస్థితికి దొంగలు చేరుకున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు జూదలాడిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. జూదంలో డబ్బులు పోగొట్టుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. టిడిపి అధికారం వచ్చింది కేవలం ముగ్గురాయి దొంగతనం చేయడానికి, జూదాల ఆడించుకోవడానికి వైకాపా నాయకులు పోయిన దౌర్జన్యాలు చేయడానికి ప్రభుత్వం వచ్చినట్టుందన్నారు. సింహాద్రిపురంలో కేవలం ఐదు శాతం పనులు మాత్రమే పాఠశాలలో మిగిలిపోతే వాటిని కూడా వేసేందుకు ఎనిమిది మాసాలు పట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో బాబు రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,రమేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దామోదర్ రెడ్డి,తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# రైతు ఆత్మహత్యలపై విచారణ చేపట్టిన ఆర్డీవో



వేంపల్లె . (కదిలించే వార్త) జనవరి 28: మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటివల అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకోవడంతో వారి ఆర్థిక పరిస్థితిపైన పులివెందుల ఆర్డీవో చిన్నయ్య విచారణ చేపట్టారు. మండలంలోని అలవలపాడు గ్రామానికి చెందిన ఎద్దుల సాంబశివరెడ్డి, రామిరెడ్డిపల్లిలో శ్రీనువాసులు రెడ్డి, వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీలో గూడూరు ఆశీర్వాదం అనే రైతులు ఇటివల అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయా గ్రామాలకు పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తాహసిల్దారు హరినాథ్ రెడ్డిలు వెళ్లి రైతు కుటుంబ సభ్యులతో, గ్రామస్తులతో మాట్లాడినారు. అలాగే ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, విఆర్ఓ డి. ఓబయ్య, టిడిపి నేతలు జగన్నాథరెడ్డి, నరసింహరెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక సహాయం అందజేత




వరంగల్ (కదిలించే వార్త) జనవరి 28: గీసుకొండ మండల కేంద్రానికి చెందిన పసునూటి స్వాతి -కళ్యాణ్ ఎన్నారై సైంటిస్ట్ దంపతులు, సైంటిస్ట్ స్వాతి పుట్టినరోజు సందర్భంగా, తమ ఆత్మీయ మిత్రుడు కర్ణకంటి రాంమూర్తి హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న నల్లబెల్లి మండలం, నాగరాజుపల్లి గ్రామంలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తమై రూ10,000/-ల ఆర్థిక విరాళం పంపించారు. ఈసందర్భంగా పంతులుపల్లి పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి మాట్లాడుతూ.. పసునూటి స్వాతి -కళ్యాణ్ ఎన్నారై సైంటిస్ట్ దంపతులు, వృత్తి రీత్యా అమెరికా లో ఉన్నప్పటికీ, వారి మనసంతా మాతృ దేశం కోసం ఏమైనా చేయాలని ఉంటుందని, గతంలో కూడా వారు వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేశారనీ, కరోనా సమయంలో లక్షల రూపాయలు వెచ్చించి శానిటైజర్స్ ఉచితం గా పంపిణీ చేశారని, వివిధ క్రీడా టోర్నమెంట్ల నిర్వహణకు కూడా ఆర్థిక సహకారం అందజేశారనీ, ప్రస్తుతం మారుమూల ప్రాంతం లోని తమ పాఠశాల అభివృద్ధికి కూడా ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కునమళ్ల రాజన్ బాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## గ్రీవెన్స్ కార్యక్రమంలో మంత్రి ఎమ్మెల్సీ



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 28: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు రెండవ రోజు మంగళవారం మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ ప్రజా వేదిక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు సంజీవరెడ్డి సవిత తో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించామని తెలిపారు. జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా ప్రజా ఫిర్యాదుల వేదికగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎవరు అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుంది

## కార్యకర్తలకు భరోసా నింపిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 28: వైసిపి నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు పార్టీ అండగా తోడుగా నిలుస్తుందని పులివెందులలోని ఎంపీ అవినాష్ రెడ్డి తన నివాసం వద్దకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడి అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చిన్నకూడాల కార్యకర్త రామకృష్ణారెడ్డి కుటుంబాన్ని పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించాడు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి తప్పుడు హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిందని ఇప్పుడు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేక పోతున్నామని చెప్పడం సిగ్గుచేటు అని, రాష్ట్ర ప్రజలే తొందరలోనే బుద్ధి చెప్పే టైం వస్తుందని, రాష్ట్రంలో జగనన్న ఏ ఊరికి వెళ్ళినా ఏ గ్రామానికి వెళ్లిన బ్రహ్మరథం పట్టడం జరుగుతుందని రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన జగనన్న ప్రభుత్వం మళ్లీ మన ముందుకు వచ్చే రోజులు ఉన్నాయని, వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు



ఎవరు అధిరపడవద్దు అన్ని రాష్ట్ర ప్రజలందరికీ మంచి రోజులు వచ్చే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయని, కూటమి అరాచకాలకు చరమగీతం పడేస్తామని కార్యకర్తల్లో భరోసా నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పులివెందుల నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న గంగాధర్



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 28:** పులివెందుల మండలం గ్రామానికి చెందిన గంగాధర్ అనే వ్యక్తి పులివెందుల పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని స్టేషన్ ముందు పురుగుల మందు తాగగా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అక్కడ గంగాధర్ మృతి చెందడం జరిగినది. గంగాధర్ పోలీస్ స్టేషన్ ముందు పురుగుల మందు తాగే మృతి చెందడానికి గల కారణాలను ప్రింట్ మీడియా ప్రతినిధులు అర్బన్ సీఐ నరసింహులు ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ గంగాధర అనే వ్యక్తి వారి గ్రామానికి చెందిన వేరే గంగాధర్ భార్యతో అక్రమ సంబంధం పెట్టుకోవడం జరిగినదని పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగిన మృతి చెందిన గంగాధర్ను అక్రమ సంబంధం పెట్టుకున్న గంగాధర్ ఏదో అన్నాడని దాన్ని మనసులో పెట్టుకొని మృతి చెందిన గంగాధర్ అక్రమ సంబంధం కలిగిన గంగాధర్ పై దాడి చేయగా దాడిలో గాయపడిన గంగాధర్ పులివెందుల అర్బన్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పురుగుల మందు తాగే మృతి చెందిన గంగాధర పై అట్టెం టు మర్డర్ కింద కేసు నమోదు చేయడం జరిగినదని సిఐ తెలిపారు. కేసు నమోదు చేసిన కారణంగా దాడి చేసిన గంగాధర్ కోసం గాలింపు చర్యలు చేపడుతుండగా ఆయన గ్రామం నుండి గాని



పరిసర ప్రాంతాల నుండి దొరకకుండా అప్ స్టాండ్ అవడం జరిగినదని. మంగళవారం పురుగుల మందు డబ్బా తీసుకొని వచ్చి స్టేషన్ ముందు తాగారని ఆయనను ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్ నందు ఉన్నారని వివరించారు.. హాస్పిటల్ నందు వైద్య పరీక్షలు నిర్వహిస్తుండగా గంగాధర్ మృతి చెందాడు అని తెలిపారు

# తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్ .

## కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి .




పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 28:** రాష్ట్రం రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని చెప్పింది మీరే.కూటమిని గెలిపిస్తే 100 రోజుల్లో గాడిన పెడతామన్నది మీరే. తీరా గెలిచాక హామీలపై మడతపేచీ పెట్టడం ఎంతవరకు సమంజసం ? అని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం తెలిపారు ఈ సందర్భంగా వారు పత్రికాముఖంగా మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉందనిసాకులు వెతకడం మాని, పథకాల అమలుపై దృష్టి పెట్టండి. - రాష్ట్ర దీనస్థితిపై ప్రధాని మోడీని పట్టుబట్టండి.పథకాలకు కావాల్సిన నిధులు ఇవ్వాలని అడగండి గతంలో ఆర్థిక అరాచకంపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించండి తెలిపారు

# ఫిబ్రవరి 1న కాశీ మహా పాదయాత్ర



సింహాద్రిపురం **(కదిలించే వార్త) జనవరి 28:** సింహాద్రిపురం మండలం కసనూరు నుంచి ఫిబ్రవరి 01తేదీన కాశీ మహా పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు శివయ్య గారి సాంబశివరెడ్డి పేర్కొన్నారు. ఈ కాశి మహా పాదయాత్ర దాదాపుగా 45 రోజులపాటు కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ పాదయాత్ర పులివెందులలో ప్రారంభమై ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల మీదుగా కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు, తెలంగాణలోని హైదరాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్రలోని నాగపూర్ , మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ మీదుగా కొనసాగుతుందన్నారు. ప్రపంచ శాంతి కోసం అందరూ బాగుండాలని ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. పాదయాత్రలో పాల్గొన్న దలచిన వారు9704288772 అనే నెంబర్కు సంప్రదించాలని ఆయన వెల్లడించారు. ఆసక్తి కలిగిన వారు ఈ పాదయాత్రలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



హనుమకొండ **(కదిలించే వార్త) జనవరి 28:** హన్మకొండ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన సంవత్సర -2025 క్యాలెండర్ ను టీడబ్ల్యూజేఏ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ డీపీఆర్ఓ జీవీ భానుప్రసాద్ ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భానోతు వెంకన్న నాయక్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో టీడబ్ల్యూజేఏ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హుస్సేన్ నాయక్, టీడబ్ల్యూజేఏ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దేవేందర్ నాయక్, కోశాధికారి భూక్యా సిద్దు నాయక్, భూక్యా శ్రావణ్ నాయక్, లావుడియా రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొని చైతన్యవంతులు కావాలి

## -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్




కూడేరు**(కదిలించే వార్త) జనవరి 28:** ప్రభుత్వాలు కల్పిస్తున్న హక్కులు ,చట్టాలపై మహిళలు అవగాహన పెంపొందించుకొని చైతన్యవంతులు కావాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కూడేరులోని ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ మహిళా కమిషన్.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మహిళలు ఉచితంగా సేవలు పొందవచ్చున్నారు. మహిళలు వారికి కల్పించిన హక్కులు చట్టాల పై అవగాహన తప్పనిసరి అన్నారు. ఎక్కడైనా బాలికలు, మహిళలపై లైంగిక ఇతర దాడులు జరిగితే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు ఇవ్వాలని సూచించారు. ఇలాంటి సమయంలో బాధితులకు తోటి మహిళలు కూడా అండగా నిలవాలని సూచించారు. మహిళలకు అక్షర జ్ఞానం ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి, సిడిపిఓ శ్రీదేవి , ఎంఈఓ మహమ్మద్ గౌస్ , ఈఓఆర్డి రాధాకృష్ణ ,ఏపీఎం దేవానంద ఫిలిప్ సన్ తదితరులు పాల్గొన్నారు.



# అంకిత భావంతో పని చేయండి

## -సిడిపిఓ శ్రీదేవి



కూడేరు **(కదిలించే వార్త) జనవరి 28:** విధులను అంకిత భావంతో నిర్వర్తిస్తూ అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని సిడిపిఓ శ్రీదేవి సూచించారు. మంగళవారం కూడేరులోని ఎమ్మార్సీ సెంటర్ ఆవరణలో అంగన్వాడి కార్యకర్తలకు సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ విచ్చేసి మాట్లాడారు. కేంద్రాల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులకు, గర్భిణీలకు తప్పనిసరిగా అందించాలన్నారు. నేను ప్రకారం పిల్లలకు శుభ్రతతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులు వారి వయసుకు తగ్గ ఎత్తు బరువు ఉండేలా చర్యలు చేపట్టాలని తెలియజేశారు కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ ఎల్లమ్మ సూపర్వైజర్లు రాజేశ్వరి అరుణ పాల్గొన్నారు

# గద్దర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వెంటనే భర్తరఫ్ చేయాలి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

గద్దర్ ను అవమానించడం విచారకరం

బండి సంజయ్ ని తెలంగాణ నుంచి ప్రజలు తరిమి కొడతారు.

బీజేపీ పార్టీ కి పని చేస్తేనే అవార్డులు ఇస్తారా.

బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలి.



పరకాల **(కదిలించే వార్త) జనవరి 28:** ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర యూత్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు దొమ్మటి కృష్ణకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బండి సంజయ్ మాటలు గల్లీ లీడర్ కంటే హీనంగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. గద్దర్ తన ఆటపాటలతో తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని ఉద్రూతలూగించారన్నారు.తన జీవితం మొత్తం పేద, బడుగు, బలహీన వర్గాల కోసం, తెలంగాణ కోసం త్యాగం చేశారన్నారు. అమరుడిని పట్టుకొని అవమానకరంగా మాట్లాడడం బండి సంజయ్ కున్న సంస్కారనికి నిదర్శనం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ సంస్కృతి, కళలు,గద్దర్ పాటలు, కవితల్లో ప్రతిబింబిస్తాయని గద్దర్ మరణించినప్పుడు ప్రధాని మోడీ పంపిన సంతాప లేఖలో పేర్కొన్నారని గుర్తు చేశారు. బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, బాధలు గద్దర్ పాటలలో ప్రతిబింబిస్తాయన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, కవితలను పునర్జీవింప జేయడంలో గద్దర్ పాత్ర మరువలేనిదన్నారు. ఆయన కృషి ఎప్పటికీ నిలిచిపోతుందని కొనియాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీనే గద్దర్ సేవలను కొనియాడితే తెలంగాణలో పుట్టి, తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన సంజయ్ గద్దర్ గురించి నీచంగా మాట్లాడడం దుర్మార్గమని మండిపడ్డారు . తెలంగాణ ను అవమానించిన సంజయ్ కు తెలంగాణలో ఉండే అర్హత లేదన్నారు. తెలంగాణలో ఉండాలంటే ప్రజలకు క్షమాపణ చెప్పాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ డిమాండ్ చేశారు. ఇట్టి సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షుడు తనగుల సందీప్, దామెర మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, పరకాల మండల యూత్ ఉపాధ్యక్షుడు సిలువేరు రాఘవ, పోలేపాక ప్రశాంత్, బాగాది రమేష్ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు

జిల్లా అభివృద్ధిపై సీఎం తో చర్చించిన ఎమ్మెల్యేలు.

ఎమ్మెల్యేల వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

జిల్లాతో పాటు వరంగల్ నగర అభివృద్ధికి స్పష్టమైన హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు.



వరంగల్ **(కదిలించే వార్త) జనవరి 28:** వరంగల్ జిల్లా అభివృద్ధి పై హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్ నాగరాజు, రాంచంద్రు నాయక్, మామిడాల యశస్విని రెడ్డి, పీసిసి ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య జిల్లా అభివృద్ధి పై చర్చించారు. వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులను వేగవంతం చేసి వీలైనంత తొందరలో హాస్పిటల్ ను ప్రారంభించి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రాంపూర్, మడికొండ గ్రామాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ద్వారా గాలి, త్రాగునీరు కలుషితం అవుతుందని విపరీతమైన పొగ ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున తక్షణమే డంపింగ్ యార్డ్ ను అక్కడినుండి తరలించాలని కోరారు. గ్రేటర్ వరంగల్ నగరానికి మంజూరైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి డి పి ఆర్ తయారుచేసి త్వరితగతిన పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని అభ్యర్థించారు. వరంగల్ ఔటర్ రింగ్ రోడ్ కు సంబంధించిన ఎస్టిమేషన్స్ వేగవంతంగా పనులు ప్రారంభించాలని కోరారు. వీటన్నింటి పై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జనవరి 31 నాడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అడిగిన వెంటనే వరంగల్ అభివృద్ధిపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రి కి జిల్లా ఎమ్మెల్యేలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా ప్రకటించినందుకు అభినందనలు తెలుపుతూ ముఖ్యమంత్రి ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

# వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్ కు ఎంపిక



వేంపల్లె **(కదిలించే వార్త) జనవరి 28:** స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బి చక్రపాణి రెడ్డి తెలిపారు. జనవరి 17 నుంచి 21వ తేదీ వరకు కాకినాడ జిల్లా పెద్దాపురం లోని శ్రీ ప్రకాష్ సీనర్జీ పాఠశాలలో నిర్వహించిన నేషనల్ స్కూల్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు టి. తనుశ్రీ, కౌశిక్ లు పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచి వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్ కు అర్హత సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ ఏడాది మార్చి 19 నుంచి 29 వరకు సెర్బియాలో నిర్వహించనున్న వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనున్నారని చెప్పారు. ప్రతిభ కనబరచడం పట్ల విద్యార్థులను నగదు బహుమతితో సత్కరించారు. వారి విజయానికి సహకరించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కరస్పాండెంట్ తో పాటు మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు

# అరవకూరులో పశు ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



కూడేరు **(కదిలించే వార్త) జనవరి 28:** కూడేరు మండల పరిధిలోని అరవకూరులో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల పశు వైద్యాధికారి శ్రీనివాసులు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ భాగ్యలక్ష్మి , ఏహెచ్ఏ లు రామాంజనేయులు. రఘు వర్ధన్, దామోదర్ ,భవాని. యశోదా,గ్రామ టిడిపి అధ్యక్షులు బంది.శ్రీరాములు. మాజీ. సర్పంచ్ కురుగుంట ప్రసాద్, మండల నాయకులు పుట్టా నరేష్, నారాయణ.ఓబులేసు. శ్రీనివాసులు.చిన్న ఓబన్న, మాజీ డీలర్ సంగమేష్,ఆయకట్టు సభ్యుడు శేఖర్. ,సంగప్ప,సుబ్బారాయుడు ,మహేష్, చిన్ననారాయణ, ఓబులమూర్తి, రామాంజనేయులు . పెద్ద అక్కులప్ప. ఈశ్వరయ్య. బాలకృష్ణ. అహోబిలం పాల్గొన్నారు.



# అంతరగంగలో వైభవంగా పెద్దమ్మ జాతర



కూడేరు**(కదిలించే వార్త) జనవరి 28:** కూడేరు మండల పరిధిలోని అంతరగంగలో మంగళవారం పెద్దమ్మ జాతరను గ్రామస్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పెద్దమ్మ దేవత మూర్తికి వివిధ పట్టు వస్త్రాలు, ఆభరణాలతో విశేషంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు .ఈ సందర్భంగా పెద్దమ్మ అమ్మవారి నామస్మరణ మార్మోగింది.

# కలెక్టర్ ఆఫీస్ ఆవరణంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి


## ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్..



కడప **(కదిలించే వార్త) జనవరి 28:** కడప కలెక్టరేట్ ఆఫీస్ కి నిత్యం ప్రజలు తమ యొక్క సమస్యలను విన్నవించుకోవడానికి వందలాదిమంది వస్తూ ఉంటారని, పబ్లిక్ టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా కలెక్టర్ గారు ప్రజల యొక్క ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ ఆవరణంలో గేటు బయట పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించే విధంగా కృషి చేయాలని అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారము జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ మాట్లాడుతూ జిల్లా పరిపాలన భవన్ కలెక్టరేట్ కి నిత్యం ప్రజలు తమ యొక్క సమస్యలను విన్నవించుకోవడానికి వస్తుంటారని, ముఖ్యంగా ఎక్కువ శాతం మహిళలు కలెక్టర్ ఆఫీస్ కి రావడం జరుగుతుందని, పబ్లిక్ టాయిలెట్స్ లేక ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సోమవారం జరిగే పబ్లిక్ గ్రీవన్స్ కి జిల్లా నలుమూలల నుండి అనేకమంది ప్రజలు రావడం జరుగుతుందనీ, టాయిలెట్స్ అవకాశం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. అనేకమార్లు జిల్లా అధికారులకు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని విన్నవించినా కూడా ఫలితం శూన్యమని, ఇప్పటికైనా కలెక్టర్ గారూ చొరవ చూపి కలెక్టర్ ఆవరణం గేటు బయట ప్రజలకు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఆగ్రహం మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శి సుబ్బమ్మ, జిల్లా కన్వీనర్ అరుణకుమారి, అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాయలసీమ సగిలి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు..

# సీఎం చంద్రబాబుకు లేఖ

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి



కడప **(కదిలించే వార్త) జనవరి 28:** విద్యార్థుల ఆత్మహత్య లపై టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి సాయిశ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి లేఖ రాశారు. ఆంధ్ర ప్రదేశ్ లో కార్పొరేట్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థుల పై బలవంతపు ఫీజుల వసూళ్లు, మరియు ఫీజు కట్టని విద్యార్థుల పట్ల యాజమాన్యం తో పాటు సిబ్బంది అనుసరిస్తున్న విధ్వంసకరమైన మాటలు, దారుణ దూషణల నేపథ్యంలో విద్యార్థులు ఆత్మహత్య లకు పాల్పడేలా ప్రేరేపిస్తున్నాయని సాయిశ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి కి రాసిన లేఖ లో పెరదకొన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు మరియు వాటి నివారణ కోసం చక్రపాణి నాయకత్వంలో ఒక కమిటీను 2017 లో ఏర్పాటు చేశారని ఈ కమిటీ ప్రాముఖ్యమైన నివేదికలను సమర్పించినప్పటికీ, వాటిని అమలు చేసే శాసనబద్ధమైన చట్టంగా సవరించబడకపోవడంతో చక్రపాణి కమిటీ నివేదికలను అధికారికంగా అమలులోకి తీసుకురాలేదని ఇప్పుడు ఆ నివేదికకు చట్టబద్ధత కల్పించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని కోరారు. విద్యార్థుల ఆత్మహత్య లను నివారించే చర్యలు తీసుకోగలని ఆశిస్తున్నానంటూ ఆ లేఖ లో పేర్కొన్నారు.

# కొత్త కోణంలో రాచరికం సినిమా

## ప్రొడ్యూసర్ ఈశ్వర్..




కడప **(కదిలించే వార్త) జనవరి 28:** రాచరికం సినిమా కొత్త కోణంలో రాయలసీమ ఇతివృత్తాంతంగా మహిళా శక్తిని తెలియజేసే సన్నివేశంతో తీశామని యూనిట్ ప్రొడ్యూసర్ ఈశ్వర్, డైరక్టర్ సురేష్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమకు చెందిన అనంతపురం జిల్లా లో ఒక సంఘటనను తీసుకుని మహిళా శక్తిని సినిమాలో చూపించామని పేర్కొన్నారు. హీరోయిన్ అప్సర రాణి మాట్లాడుతూ తొలిసారి కడపకు వచ్చామని చెప్పారు. దర్గా కు వెళ్లి ప్రార్థనలు చేశామని పేర్కొన్నారు. ఇది నా తొలి సినిమా అన్నారు. ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకు వస్తోందని చెప్పారు. ఆదరించాలని కోరారు. హీరో జయ శంకర్ మాట్లాడుతూ రాచరికం టీం ప్రమోషన్ కోసం వచ్చామని తెలిపారు. ఒక రోజు కడపలో స్టే చేస్తున్నామని చెప్పారు. రాయలసీమ నేపథ్యంలో తీసిన సినిమా ఇది అన్నారు. ఇప్పటి వరకు ఎవరూ చూపానీ ఇతివృత్తం తో తీశారన్నారు. బడ్జెట్ ఎక్కువ చాలా రిస్క్ తీసుకున్నామని తెలిపారు. ఒక కొత్త విషయాన్ని ప్రపంచానికి చెప్పడానికి ప్రయత్నం చేశామని చెప్పారు. సినిమా చూసి విజయవంతం చేయాలని కోరారు. యూత్, కొన్ని వర్గాలు ఓన్ చేసుకునేలా క్యారెక్టర్లు ఉంటాయి. ఇందులో మహిళా సాధికారిత ను అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్నారు. మీడియం ధియేటర్ రైట్స్ కూడా తీసుకోవడం ఒక గొప్ప పరిణామమని తెలిపారు. వరుణ్ సందేశ్ నటన చాలా గొప్పగా చూస్తారని చెప్పారు. కొత్త కోణంలో ఉంటుందని పేర్కొన్నారు. యాక్షన్ మూవీ కాదు, మహిళ ప్రధాన పాత్రతో కథనం నడుస్తుందని చెప్పారు..

మాట్లాడుతున్న హీరోయిన్ అప్సర రాణి..

# పొలం పనుల్లో విద్యుత్ షాకుతో ఎద్దు మృతి....



గార్లదిన్నె **(కదిలించే వార్త) జనవరి 28:** గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందిన రాముడు అనే రైతు పొలంలో అదే గ్రామానికి చెందిన ఆనంద్ అనే వ్యవసాయ కూలీ తన కాడి ఎద్దులతో మంగళవారం వ్యవసాయ పనులకు వెళ్ళగా , పని ముగించుకున్న సమయంలో కాడిలోని ఒక ఎద్దు దాహంతో నీరు తాగుతుండగా పొలంలోని మోటార్ కు ఉన్న విద్యుత్ వైరు అర్తింగ్ వలన నీటి ద్వారా విద్యుత్ షాక్ తగిలి ఆనంద్ అనే రైతు కూలీకి చెందిన ఎద్దు మృతి చెందడం జరిగింది. ఇటీవలే 1,50,000 వ్యయంతో రైతు కాడి ఎద్దులను కొనుగోలు చేసినట్టు తెలియజేశారు. తన జీవనాధారమైన ఎద్దు మృతి చెందడంతో రైతు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# వడ్డే వన్నూరు పరామర్శించిన ముంటిమడు కేశవరెడ్డి




గార్లదిన్నె మండలం**(కదిలించే వార్త) జనవరి 28:** ఇల్లూరు గ్రామంలో నివాసముంటున్న జిల్లా వడ్డే సాధికార కమిటీ అధ్యక్షులు వడ్డే వన్నూర్ కాలికి గాయమై యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి అన్న గారు హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల కన్వీనర్ జయరాం, పెనాకచర్ల నరసింహ రెడ్డి, ఇల్లూరు సుంకా, చితంబరప్ప, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రానికే ఆదర్శంగా..

# ఆటోమేషన్ కిచెన్ లను తీర్చిదిద్దుతాం

### జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి..



కడప (కదిలించే వార్త) జనవరి 28: ఆకాంక్షిత జిల్లాలో ఎంపికైన ఆకాంక్షిత బ్లాకులలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేస్తున్న ఆటోమేషన్ కిచెన్స్ (మోడల్ కిచెన్) లను రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. ఆకాంక్ష బ్లాకుల అభివృద్ధి పరిశీలనలో భాగంగా... మంగళవారం చింతకొమ్మ దిన్నె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, జె. కొత్తపల్లె ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదటగా చింతకొమ్మ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జె. కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో నిర్మించ తలపెట్టిన ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) భవన నిర్మాణాలకు సంబంధించి స్థల పరిశీలన, అనుకూలతలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులతో మాట్లాడి.. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందిస్తున్నారా లేదా అని అడుగుతూ అక్కడి వంటగది సౌకర్యాలను పరిశీలించారు. సరుకులు, వంట చెరుకు, వంట గ్యాస్ తదితర వంట నిర్వహణకు అయ్యే ఖర్చు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబందిత




ఇంజనీరింగ్ అధికారులకు మోడల్ కిచెన్ ప్లాన్ పై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం సికే మండలంలోని పెద్ద కాంపల్లె గ్రామ రెవెన్యూ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సిబ్బంది వీఆర్వో, విలేజ్ సర్వేర్లతో విలేజ్ మ్యాపును పరిశీలిస్తూ రోవర్ ద్వారా రీ సర్వే ప్రక్రియ ఎలా నిర్వహిస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్ణీత గడువులోగా రీ సర్వే పనులు పూర్తి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఆగ్రోస్ డిఎం, ఎడిపి పర్యవేక్షక అధికారి జోయల్ విజయ్ కుమార్, సికె దిన్నె తహసిల్దార్ నాగేశ్వరరావు, సంబందిత ఇంజనీరింగ్ అధికారులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

# కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానం అమలు కావాలి

### జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు..



కడప (కదిలించే వార్త) జనవరి 28: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, టైపిస్టులు, సిబ్బందికి ఈ-ఆఫీస్ నిర్వహణపై ఎన్ఐసి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ఈ-ఆఫీస్ సిస్టమ్ ఆచరణలో ఉండగా.. అన్ని శాఖల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఇక మీదట అన్ని కార్యాలయాల్లో తప్పనిసరిగా ఈ ప్రక్రియ అమలు చేయాలన్నారు. ఇంకనూ ఆచరణలో లేని శాఖలు అందుకు సంబంధించిన కనీస మౌలిక సదుపాయాలను వెంటనే సమకూర్చుకోవాలన్నారు,



ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ఫర్మేషన్ అధికారి డా. టి.ఆర్. విజయ్ కుమార్, ఈ-ఆఫీస్ టెక్నికల్ అసిస్టెంట్స్ శ్రీనివాస రావ్ అనిల్ కుమార్ రెడ్డి, టైపిస్టులు, టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహానికి యూసిఐ ఎల్ వితరణ

### జిల్లా కలెక్టర్ కు రూ.20 లక్షల చెక్కును అందించిన యూ సి ఐ ఎల్ ప్రతినిధులు..



కడప (కదిలించే వార్త) జనవరి 28: వేముల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహానికి మరమత్తులు, ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే నిమిత్తం మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరికి రూ 20 లక్షల చెక్కును యూ సి ఐ ఎల్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహానికి తమ వంతు సహాయం అందించినందుకు యూ సి ఐ ఎల్ ప్రతినిధులకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూ సి ఐ ఎల్ జనరల్ మేనేజర్ ఎం ఎస్ రావు, జనరల్ మేనేజర్ (మిల్) సుమన్ సర్కార్, డి జి ఎం (అకౌంట్స్) బి. శ్రీకాంత్, చీఫ్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్, సీఎస్ఆర్ హెడ్ నవీన్ కుమార్ రెడ్డి, సి ఎస్ ఆర్ కోఆర్డినేటర్ గంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు వేగంగా చేపట్టాలి

-36ఏ ప్యాకేజీ పనులు తొందరగా పూర్తి చేయాలి.

-రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 28: హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులు వేగంగా చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు కింద 36ఏ ప్యాకేజీ, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ కింద మాల్యాల నుంచి జీడిపల్లి వరకు కాలువ వెడల్పు జరుగుతోందని, అందులో జంగిల్ క్లియరెన్స్ మొదలు కాగా, పనులు వేగంగా చేపట్టాలన్నారు. జంగిల్ క్లియరెన్స్ కు ముందు, పనులు చేసిన తర్వాత డ్రోన్ ద్వారా క్యాప్చర్ చేసి ఫోటోలు తీయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా అవసరమైన భూసేకరణకు సంబంధించి పరిహారం చెల్లించేందుకోసం సిఎఫ్ఎంఎస్ లో ఎక్కించాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ వెడల్పులో భాగంగా అడ్డుగా ఉన్న విద్యుత్ పోల్స్ ని వెంటనే తొలగించాలన్నారు. భూ సేకరణ ఎక్కడ వరకు ఉందో అక్కడ వరకు పెడ్ మార్కింగ్ చేయాలని, ఎక్కడ సమస్యలు ఉన్నాయో అక్కడ పెడ్ మార్కింగ్ చేసి పనులు మొదలు పెట్టాలని తహసీల్దార్, సర్వే శాఖ అధికారులను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కింద 33, 34 ప్యాకేజీలలో కూడా జంగిల్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి నియోజకవర్గంలో, ఇతర చోట్ల అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కర్నూలు హెచ్ఎన్ఎస్ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వరప్రసాద్, హెచ్ఎన్ఎస్ఎస్ ల్యాండ్ అక్విజేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, గుంతకల్లు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ నాయక్, కర్నూలు హెచ్ఎన్ఎస్ఎస్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ కళ్యాణదుర్గం ఆపరేషన్ ఈఈ శేషాద్రి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సంబంధిత తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# అనంత హార్టికల్చర్ కాంక్లేవ్,ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి.

-అన్ని రకాల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస.

అనంతపురం,(కదిలించే వార్త) జనవరి 28: అనంతపురం జిల్లాలో మొట్టమొదటిసారి నిర్వహించే "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో "అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వతేదీన నగరంలోని ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కళాశాలలో ఐడి లిక్కర్ కు సంబంధించి న్యూ పాలసీలో భాగంగా నవోదయం కార్యక్రమం నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారు పాల్గొననున్నారని, ఈ నేపథ్యంలో ఈనెల 31వ తేదీన జరగాల్సిన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని ఎప్పుడు నిర్వహిస్తామనేది త్వరలో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించేందుకోసం వివిధ కమిటీలు ఏర్పాటు చేశామని, జిల్లా అధికారులకు డ్యూటీలు వేయడం జరిగిందని, దాని ప్రకారం అధికారులు చక్కగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి సంబంధించి స్టేషనరీ, బ్రోచర్, పోస్టర్, ఫోల్డర్, ఎజెండా కోసం డిపిఓని ఇంచార్జిగా నియమించామని, అవార్డుల కోసం మార్కెటింగ్ ఎడిని, ఇన్విటేషన్ ఇంచార్జిగా జిల్లా హార్టికల్చర్ అధికారిని,



రిసెప్షన్ కమిటీ మరియు ప్రోటోకాల్ కోసం ఏపిఎంఐపి పిడిని, ఫుడ్ కమిటీకి సివిల్ సప్లై డిఎం, వెన్యూ కమిటీకి బిసి వెల్ఫేర్ డిడిని, డయాస్ ఇంఛార్జిగా అనంతపురం తహసీల్దార్ ను, నోట్స్, మెటీరియల్ కంటెంట్ కోసం సిపిఓని, స్టాల్స్ కి హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డీసి, అకామిడేషన్ కమిటీకి డిఆర్డిఏ పిడి, పార్కింగ్ ఇన్చార్జిగా ఎస్పి, సానిటేషన్ కోసం మున్సిపల్ కమిషనర్, తాగునీటి సరఫరా కోసం ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, డెకరేషన్ మరియు ఫ్లెక్సీ ఇంచార్జిగా డిటిడబ్ల్యూఓ, ఐటీ కమిటీకి డిఐసి ఎన్ఐసి, లైవ్ ట్రాన్స్పోర్ట్ కమిటీకి డిటిసి, రిజిస్ట్రేషన్ కమిటీకి స్కిల్ డెవలప్మెంట్ అధికారి, తదితరులతో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అనంత బ్రాండ్ ను ఇనుమడించేలా కార్పొరేట్ స్థాయిలో అధికారులు తమకు అప్పగించిన విధులను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, ఆర్డీఓ కేశవ నాయుడు, సిపిఓ అశోక్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్, జిల్లా అధికారి ప్రతాపరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, జడ్పి డిప్యూటీ సిఈఓ వెంకటసుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిటిసి వీర్రాజు, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఎపిసి శైలజ, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఉద్యాన శాఖ అధికారి పల్లవి, ఆయా శాఖల అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు, హెచ్ఈఓలు, తదితరులు పాల్గొన్నారు.



# పుదుచ్చేరిలో దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ - 2025 నిర్వహణ.

-ఉత్తమ టీచర్ కేటగిరిలో మన జిల్లాకు చెందిన ఉపాధ్యాయ విభాగంకి రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి.

-స్టూడెంట్స్ గ్రూప్ క్యాటగిరీలో ప్రత్యేక అవార్డు సాధించిన హనకనహాల్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీలు

-సంతోషం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 28: పుదుచ్చేరిలో ఓల్డ్ పోర్ట్ గ్రౌండ్లో పుదుచ్చేరి ప్రభుత్వం డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి 25వ తేదీ వరకు ఐదు రోజుల పాటు దక్షిణ భాతదేశం స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన (దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ - 2025) నిర్వహించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో టీచర్ విభాగం నుండి అనంతపురం జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఉరవకొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆమిద్యాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బండి శ్రీనివాసులు తయారుచేసిన "కాంతి ధర్మాలను సులువుగా వివరించేందుకు ఉపాధ్యాయులకు ఉపకరించే పరికరాలు" అనే ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతిని గెలుచుకోవడం జరిగింది. పుదుచ్చేరి స్పీకర్ మరియు విద్యా శాఖామంత్రి చేతుల మీదుగా టీచర్ ఎగ్జిబిట్ ప్రథమ విజేత బండి శ్రీనివాసులు బహుమతిని అందుకున్నారు. అలాగే అనంతపురం జిల్లా కనేకల్ మండలం హనకనహాల్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు పి.గీతా రెడ్డి (9వ తరగతి), డి.మహాలక్ష్మి (9వ తరగతి) జిల్లా నుంచి గ్రూపు కేటగిరీ నుండి పాల్గొనగా, విద్యార్థినిలు తయారుచేసిన " వృద్ధులకు అన్ని విధాలుగా ఉపయోగ పడే ఊత కర్ర" ప్రాజెక్టుకు ప్రత్యేక కేటగిరీ బహుమతి లభించింది. వృద్ధులకు అనువైన బహుళ ఉపయోగాలు కలిగిన ఊత కర్ర, వృద్ధులు మరియు రోగులకు నిత్య జీవితంలో అవసరమైన అనేక సౌకర్యాలను అందిస్తుంది. ఇది సాధారణముగా నడిచేందుకు ఊతమివ్వటమే గాకుండా వివిధ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకతలు కలిగి ఉన్నాయి. నడకకు మద్దతు, ఆధారాన్ని ఇస్తుంది, కుర్చీ సదుపాయం, వినోదం కోసం మొబైల్ హోల్డర్, లైట్ సదుపాయం, అత్యవసర అలారం, ఆత్మరక్షణ, జంతువుల నుండి రక్షణ కల్పించేలా దీనిని తయారు చేశారు. ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక కేటగిరీ బహుమతి లభించడం జరిగింది. గైడ్ ఉపాధ్యాయులు మేడా ప్రసాద్ ఎస్ఏ, బయో. ఆధ్వర్యంలో విద్యార్థినిలు ఈ ప్రాజెక్టును తయారు చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతిని గెలుచుకోవడం, హనకనహాల్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినీలు దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ - 2025లో ప్రత్యేక కేటగిరీ బహుమతి సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి బి.ప్రసాద్ బాబు మరియు సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ కూడా వారిని అభినందించారు.



# ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి.

-1వ తేదీన ఉదయం 6 గంటలకి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలి, మధ్యాహ్నంలోపు పూర్తి చేయాలి.

-నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలి.

-వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.



అనంతపురం,(కదిలించే వార్త) జనవరి 28: ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఫిబ్రవరి 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్డీఏ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తేదీన ఉదయం 6 గంటలకి ఖచ్చితంగా పెన్షన్ల పంపిణీ మొదలు కావాలని, ఎవరు ముందుగా వెళ్ళరాదని, మధ్యాహ్నంలోపు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్లను అందించాలని, ఎక్కడ నుంచి జియో ట్యాగ్ చేశారో అక్కడికి వెళ్లే పింఛన్లను అందించాలన్నారు. ఒకటో తేదీన నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఉదయం 6 గంటల నుంచి ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం ముందుగానే బ్యాంకుల నుంచి సకాలంలో డబ్బులు డ్రా చేసుకుని సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో వారి శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను, కార్యకలాపాలను తనిఖీ చేయాలన్నారు. ఒకటో తేదీన హౌసింగ్ పరిధిలో హౌసింగ్ కాలనీలలో పూర్తయిన ఇళ్లకు సంబంధించిన తాళాలు అప్పగించే కార్యక్రమం చేయాలని, ఇందులో ప్రత్యేక అధికారులు పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సింగరావు, డివిఈవో వెంకటరమణ నాయక్, హౌసింగ్ పీడీ శైలజ, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ డిపో ప్రారంభ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 28: నూతన ఎక్సైజ్ డిపో ప్రారంభ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం రూరల్ లోని సోములదొడ్డి వద్దనున్న నూతన ఎక్సైజ్ డిపోను, పాత ఎక్సైజ్ డిపోలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ డిపోలలో కార్యకలాపాలు ఏ విధంగా సాగుతున్నాయి, స్టాక్ వివరాలు, నాణ్యత వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వతేదీన నగరంలోని ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కళాశాలలో ఐడి లిక్కర్ కు



సంబంధించి న్యూ పాలసీలో భాగంగా నిర్వహించే నవోదయం కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పాల్గొననున్నారని, అనంతరం సోములదొడ్డి వద్ద నిర్మించిన ఎక్సైజ్ మంత్రి నూతన ఎక్సైజ్ డిపోను ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, డిపో మేనేజర్ వెంకట్ నాయుడు, అసిస్టెంట్ డిపో మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో నిత్యావసర వస్తువులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలి

-దీపం- 2 పథకం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలి.

-జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.



అనంతపురం,(కదిలించే వార్త) జనవరి 28: అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా స్థాయి పౌర సరఫరా శాఖ సమన్వయ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అందరూ సిఎస్డిటీలు కూడా అన్ని ఎండియు వాహనములు నిర్ణీత సమయంలో నిత్యావసర వస్తువులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని ఎఫ్పీ షాపులను, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలన్నారు. అలాగే పిడీఎస్ బియ్యం ప్రక్క దారి పట్టకుండా నిఘా ఉంచి అలా చేస్తున్న వారి మీద 6ఏ కేసులు నమోదు చేయాలన్నారు. దీపం 2 పథకం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలన్నారు. అలాగే గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే సమయంలో సరఫరా వ్యక్తులు అదనపు చార్జీలు వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలా ఎవరైనా వసూలు చేస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత గ్యాస్ ఏజెన్సీల యొక్క లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నప్పుడు తూకంలో ఎటువంటి తేడా రాకుండా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రేషన్ షాప్ లకు బియ్యం సరఫరా చేసేటప్పుడు, రేషన్ షాప్ నుంచి రేషన్ కార్డు దారునికి పంపిణీ చేయునప్పుడు తూకంలో ఎటువంటి తేడా లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ లో ఉన్న వెయిట్ బ్రిడ్జిస్,రేపేరి చేయించి సక్రమంగా పని చేయుటకు, డిపో మేనేజర్, పౌర సరఫరా శాఖ వారు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రమేష్ రెడ్డి, సిఎస్డిటీలు, ఎండియు వాహన అధ్యక్షుడు, ఎఫ్పీ షాపు డీలర్ సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు.

# 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలి.

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, కదిలించే వార్త,జనవరి 28 : రానున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించాలని, ఇందుకోసం ప్రిన్సిపల్స్ కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో కేజీబీవీ, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ తో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీ, మోడల్ స్కూల్స్ లలో యుడైస్ ని ప్రాపర్ గా అప్డేట్ చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో ప్రవర్తన తేడాగా ఉన్న వారిని, సోషల్ ఇష్యులు, ఎమోషనల్ ఇష్యులు, డెవలప్మెంట్ ఇష్యులు, కాలాస్టిక్, లాంటి రకరకాల సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి, లోపాలు ఉంటే వారికి నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు. పరీక్షలు అనగానే విద్యార్థుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించాలన్నారు. ప్రిన్సిపల్స్ అందరూ కేవలం ఉపాధ్యాయుల పాత్ర కాకుండా నాయకత్వ పాత్ర పోషించాలని, పిల్లలతో ర్యాంకులు తెప్పించేలా సాధన చేయించాలన్నారు. విజయానికి ఎలాంటి సూత్రాలు లేవని, విద్యార్థులను నమ్మాలని ప్రతి పిల్లలను ఒకే రకంగా చూడాలన్నారు. బాగా చదువుతున్న వారిని ప్రశంసించాలని, చదవలేని వారిని తిట్టరాదని, ప్రత్యేకంగా వారికి వివరించి చెప్పాలన్నారు. వచ్చే రెండు నెలల పాటు ప్రిన్సిపాల్ అందరూ బాగా పనిచేయాలని, విద్యార్థులందరికి మంచి మార్కులు వచ్చేలా చూడాలన్నారు. పరీక్షల కోసం షెడ్యూల్ ని పెట్టుకొని పని చేయాలన్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపి వారు మంచి మార్కులు సాధించేలా శ్రమ పెట్టి పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, సీఎంఓ గోపాల్, ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, కేజీబీవీ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజెఏసి,అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. కు చిరు సత్కారం.



అనంతపురం, **(కదిలించే వార్త) జనవరి 28:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కు చిరు సత్కారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం -2025 సందర్భంగా 25-01-2025 వ తేదీన జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో అనంతపురము జిల్లాలో 2024 సాధారణ ఎన్నికలలో ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ గారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఇందుకుగాను రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్ మరియు ఏపీజెఏసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి చిరుసత్కారం చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారి 2025 సం., డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజెఏసి అమరావతి చైర్మన్ ఆర్.ఎన్.దివాకర్ రావు, మహిళా విభాగం ఏపీజెఏసి అమరావతి చైర్ పర్సన్ బి. సురేఖ రావు, అసోసియేట్ చైర్మన్ బి.మల్ల రాయుడు, ట్రెజరర్ సంతోష్ గౌడ్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ టి. పెద్దయ్య, ఆర్గనైజషన్ సెక్రెటరీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ తోట చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో సుమారు 200 కుటుంబాల చేరికలు.

## -గజమాల, టపసులతో డప్పులు,వాయిద్యాలతో చిలకం మధుసూదన రెడ్డికి స్వాగతం పలికిన,12వ వార్డు ప్రజలు.



ధర్మవరం **(కదిలించే వార్త) జనవరి 28:** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని లోనికోటలోని 12 వార్డు కౌన్సిలర్ ఉమా దేవి,తొండమల రవి ల ఆధ్వర్యంలో 200 కుటుంబాలు చేరారు.చేరిన వారి వివరాలు, శివ,సోము, అభిమన్యు, మూర్తి, మధు,గుర్రప్ప,విజయ్,శివతేజ,శివప్రసాద్,అశోక్,సాంబ,బాబు,త్రిలోక్, అరుణ్,రాజు, వంశీ, నిమలకుంట శివ,నారప్ప,గిరి, జగదీష్, శివ,సంకు మురళి, సంకు వెంకటేష్,సంకు కిట్టు,సత్తి,సుమంత్,అశోక్ కుమార్,కుళ్లాయప్ప,సంకు భార్గవ్, అరుణ్, అక్కులప్ప, మహేష్, సుజిత్, సిద్ధార్థ, చంద్ర,వినోద్,వరదాపురం రంగా నాయుడు,శృతి,లావణ్య,శ్రావణి,ప్రభా,మక్కిశెట్టి లక్ష్మీ,ఐశ్వర్య,వసుంధర,రాధిక మరియు తదితరులు వీరందరికీ చిలకం మధుసూదన రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాధాణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేసుకుంటూ కార్యకర్తల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చి ప్రతి ఒక్కరూ ఉప ముఖ్య మంత్రి,పవన్ కళ్యాణ్ సిద్ధాంతలకు అనుకూలంగా పని చేసి జనసేన పార్టీకి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.తొండమాల రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మవరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు ఇలాంటి నాయకులతో కలిసి పని చేయడం మేమెంతో గర్వపడుతున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డితో గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ వాసగిరి మణికంఠ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతను ప్రాధాన్యతగా పరిగణించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయండి.

## -జిల్లా ఎస్పీ పి.జగదీష్.




అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 28:** రోడ్డు భద్రతను ప్రాధాన్యతగా పరిగణించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయండి అని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు.హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 3,572 కేసులు నమోదు చేసి రూ. 7,24,905/- లు ఫైన్స్ వేశారు.బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై చేపట్టి 319 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 63 కేసులు నమోదు చేశారు.మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డు సేఫ్టీ, తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై అప్రమత్తం చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు.

# ఎపి రాజకీయ యవనికపై చెరగని ముద్ర "యువగళం"! చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు, రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత లోకేష్..



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం : తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నాయకుడు గౌరవ నారా లోకేష్ .. అయిదేళ్ల అరాచక పాలనపై సమరశంఖం పూరించిన రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర ప్రారంభమై నేటికి రెండేళ్ళు పూర్తయింది. రాష్ట్రంలో 5కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు/ మున్సి పాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం కీలకపాత్ర పోషించింది.

### ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే!

యువగళం యాత్ర జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర మాదిరి శని, ఆదివారాల్లో వీక్లీ ఆఫ్ లతో ఆషామాషీగా సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామలేకుండా యువగళం పాదయాత్ర సాగింది. రాయలసీమలో మండుటెండల్లో సైతం మంత్రి లోకేష్ పాదయాత్రను ఆపలేదు. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70 బహిరంగసభలు, 155ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మందికి ప్రజలను యువనేతతో కనెక్ట్ అయ్యారు.

### అరాచక పాలకుల్లో వణుకు పుట్టించిన యువగళం :

యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించడంతో అప్పటి ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. కుప్పంలో యువగళం పాదయాత్ర తంబళ్లనియోజకవర్గం చేరేసరికి ప్రతి 20 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 25కేసులు బనాయించారు. ఇందులో యువనేత లోకేష్ పై 3కేసులు నమోదు చేశారు.

### రాయలసీమలో రికార్డు సృష్టించిన యువగళం :

యాత్రను అడ్డుకునేందుకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ముందుకు సాగిన తీరు టిడిపి కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపింది. ఉక్కు సంకల్పంతో యజ్ఞంలా సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వైసిపి ముష్కరమూకల వల్లకాలేదు. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు చెలరేగాయి. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారు. 124రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ మేర సీమలో యువగళం పాదయాత్ర కొనసాగింది.

### ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో జేజేలు :

చైతన్యానికి మారుపేరైన ఉభయగోదావరి జిల్లాల్లో 17 నియోజకవర్గాల పరిధిలో 23రోజులపాటు సాగిన యువగళం పాదయాత్ర జనజాతరను తలపించింది. పల్లెలు, పట్టణాలని తేడా లేకుండా అన్నివర్గాల ప్రజలు యువనేతకు ఆత్మీయస్వాగతం పలికారు. రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, పెద్దాపురం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా యువగళం ముందుకు సాగింది. లక్షలాది ప్రజలు, అభిమానులు, మహిళలు, టిడిపి-జనసేన కార్యకర్తలు యువనేతకు నీరాజనాలు పట్టారు. పిఠాపురంలో యువగళం పాదయాత్ర 5 రోజులు ఘనంగా, విజయవంతంగా జరిగింది. జిల్లా మత్స్యకారుల, దళిత సమావేశం కూడా కొనపాపపేటలో జయప్రదంగా జరిగింది.

### పదునైన ప్రసంగాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు :

యువనేత లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బహిరంగసభలు నిర్వహించి మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించారు. యువగళం పాదయాత్ర సాగిన 97అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల యువనేత లోకేష్ బహిరంగసభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనా వైఫల్యాలు, దోపిడీ విధానాలను ఎండగట్టడమేగాక, ప్రతి బహిరంగసభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేయడంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పట్టాయి. సమాధానం చెప్పలేని అధికారపార్టీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలతో ఎదురుదాడికి దిగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏంచేస్తామని స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. యువగళం పాదయాత్ర దారిలో టిడిపి హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల తాలుకూ విజయగాథలు, వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ లోకేష్ విసిరిన సెల్ఫీ ఛాలెంజ్ లు అధికార పార్టీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. వైసీపీ పాలనలో సాగిన విధ్వంసం, అవినీతిని సెల్ఫీలతో వివరిస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేశారు.

### అభిమానులు, పీడిత ప్రజలకు దగ్గరగా...

యువనేతతో సెల్ఫీ దిగిన వారి ఫోటోలను స్కానింగ్ చేయించి, ఫేస్ రికగ్నషన్ టెక్నాలజీ ద్వారా వారి ఫోన్లకే చేరేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఫోటోలను అప్ లోడ్ చేశారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంతోపాటు దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపికగా ఫోటోలు దిగారు. 226రోజుల సుదీర్ఘ పాదయాత్రలో యువనేత లోకేష్ 3.5లక్షల మందికి పైగా అభిమానులతో ఫోటోలు దిగారు.

### హామీల అమలుదిశగా ప్రజాప్రభుత్వం అడుగులు :

సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ఎన్.డి.ఎ కూటమి సూపర్ సిక్స్ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించింది. పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. కొత్తప్రభుత్వం వచ్చిన తొలిరోజునే మెగా డిఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారు. యువతకు అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువనేత లోకేష్ ఇచ్చిన హామీ అమలుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో ఆర్సెలర్స్ మిట్టల్ నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టిసిఎస్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన యువనేత లోకేష్... నారా లోకేష్ నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# రాష్టంలో రిజిస్ట్రేషన్ ఛార్జిల పెంపును విరమించు కోవాలి.

-సంపదను సృష్టిస్తా అన్న ముఖ్యమంత్రి, ప్రజల ఆస్తులకు కన్నం వేస్తారా?

-మీరు ఇచ్చిన హామీ లను అమలు చేయండి. చేత గాక పొతే దిగిపోండి.

-కూటమి ప్రభుత్వంకు, డా.పోతుల నాగరాజు, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు డిమాండ్.



అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 28:** అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ హామీ లను అమలు చేసి, ప్రజలకు మెరుగైన పాలన, పారదర్శకతో కూడిన, బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంటుంది అనుకోని ప్రజలు మిమ్మల్ని అధిక మెజారిటీ ఇచ్చి అధికారం లోకి రావడానికి మీ మీద ప్రజలు పెట్టుకొన్న నమ్మకం.అలాంటి నమ్మకాన్ని ఎలా ఒమ్ము చేస్తారు? మీకు ఉన్న అనుభవం తోనూ, కేంద్ర ప్రభుత్వం కు మీ కీలకమైన మద్దతుతో పెద్ద ఎత్తున కేంద్ర నిధులతో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమము చేపడుతారు అనుకొంటే? మీరు అందుకు విరుద్ధంగా పరిపాలన చేస్తున్నారు. మీ మాటలకు మీ చేతలకి ఎక్కడ పొంతన లేదు. రాష్టంలో పాలన పూర్తిగా గాడి తప్పి నట్లు కనిపిస్తుంది. అందుకు కారణం మీ నిర్ణయాలు మీ ఎమ్మెల్యే లు, మీ ఎంపీ లు, మీ మంత్రులు, మీ ఎమ్మెల్సీ లు చేస్తున్న అరాచకాలు, అక్రమాలు ఒక వైపు, ప్రజల నడ్డి విరిచే నిర్ణయాలు మరొక వైపు.ఇప్పటికే విద్యుత్ చార్జీల పైన, స్మార్ట్ మీటర్ల పైన, ఆర్టీసీ చార్జీల పైన, మైనింగ్ పాలసీ పైన, మద్యం మాఫియా పైన, ఇసుక మాఫియా పైన, ఎర్ర చందనం తరలింపు పైన మీ ప్రజా ప్రతి నిధులు చేస్తున్న నిర్వహకము పై పెద్ద ఎత్తున ప్రజల లో వ్యతిరేక చర్చ నడుస్తుంది. ఇలాంటి తరుణంలో భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంచి ప్రజలకు ఆర్థిక భారం వేయడం ఎంత వరకు సమంజసం. ఇప్పటికే రాష్ట్రం లో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా ఆగి పోయింది. మీరు అధికారం లోకి వస్తే పరిశ్రమలు వస్తాయి, భూముల ధరలు పెరుగు తాయి, ప్రతి ప్రాంతము అభివృద్ధి జరుగుతుంది అని ఎన్నో ఆశలు పెట్టుకొన్న ప్రజల కు నిరాశ ఎదురు అయ్యింది. పరిశ్రమలు రాకపోగా, అభివృద్ధి జరగక పోగ ధరలు మాత్రమే పెరిగితే ప్రజలు ఇబ్బందులు ఎవరికి చెప్పుకోవాలి, ఒక వైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల భూములలో మాత్రమే రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచి, రాజధాని పరిసర ప్రాంతంలో మీకు సంబందించిన వారి భూములను అమ్ముకోవడం కోసం అక్కడ వ్యాపారం పెంచుకోవడం కోసం మీ అనుచరులు, బినామీల ప్రయోజనం కోసం ఒక ముఖ్యమంత్రి గా ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఎంత వరకు సమంజసం అని ప్రజలు వాపోతున్నారు. అందుకే మీరు రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు ను వెంటనే ఉప సంహారించు కోవాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు డిమాండ్ చేస్తున్నారు.

# టెన్త్ లో వంద శాతం ఫలితాలు సాధించాలి.

## -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.



అమరావతి,**(కదిలించే వార్త) జనవరి 28:** కార్పొరేట్ కు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రమందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే పదో తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల సన్నద్ధతతో పాటు అన్ని సబ్జెక్టుల్లోనూ పాఠాలు రివిజన్ ప్రారంభమైందా..? అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే నెల రోజుల ఎంతో కీలకమని, విద్యార్థుల విద్యా ప్రగతిపై అధ్యాపకులకు ఇప్పటికే ఒక అవగాహన కలిగి ఉంటారని, సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షల పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేయొద్దన్నారు. టెన్త్ లో వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది కృషి చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఎంజేపీ స్కూళ్లు, హాస్టళ్ల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన అన్ని రకాల బకాయిలు చెల్లించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగులతో సైతం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తోందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆశయ సాధనలో భాగంగా రాబోయే టెన్త్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎంజేపీ ఉద్యోగులకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. అంతకుముందు మంత్రి సవితను ఎంజేపీ ఉద్యోగ సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ గురుకుల పాఠశాల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం... ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి.

## -జిల్లా ఎస్పీ ఆదేశాలతో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఇటుకలపల్లి పోలీసుల అవగాహన సదస్సు.






అనంతపురం **(కదిలించే వార్త) జనవరి 28:** హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రమని...ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలని ఇటుకలపల్లి ఎస్సై విజయకుమార్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్,ఆదేశాల మేరకు ఈరోజు అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో ఇటుకలపల్లి పోలీసుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటుకలపల్లి ఎస్సై విజయకుమార్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా ఎంవీ,యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలన్నారు. ఈకార్యక్రమంలో అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# కొలంబియా ధిక్కారం ట్రంప్,

అమెరికా రావడం నాకేమంత సంతోషాన్నిచ్చే విషయంకాదు. నిజానికి, కొంత విసుగు కూడా వస్తుంది. అయితే, కొన్ని నచ్చిన విషయాలు కూడా లేకపోలేదు. వాషింగ్టన్ నగరంలో నల్లజాతి ప్రజలు నివసించే ప్రాంతాలని సందర్శించడం నాకు అక్కడ ఇష్టం. అమెరికా రాజధాని నగరంలో బారికేడ్లతో నల్లజాతి ప్రజలు, లాటినో ప్రజల మధ్య ఘర్షణని నేను చూశాను. వారూ వీరూ ఏకం కావాల్సి ఉంది కాబట్టి, ఆ ఘర్షణ అర్థంలేనిది. కవి వాల్ట్ విట్మన్, వాగ్గేయకారుడు పాల్ సైమన్, మేధావి నోమ్ చామ్స్కీ, నవలా రచయిత హెన్రీ మిల్లర్ అభిమానిని నేను. నా రక్త సంబంధీకులైన శాకో, వాంజెట్టిలు అమెరికా చరిత్రలో చిరస్మరణీయులు. వాళ్ళ వారసత్వాన్ని నేను అనుసరిస్తాను. కార్మిక నాయకులు అయినందుకు వాళ్ళని అమెరికాలోని ఫాసిస్టులు మరణశిక్ష విధించి చంపేశారు. అలాంటి ఫాసిస్టులే మా దేశంలోనూ ఉన్నారు. ట్రంప్, మీ దేశపు చమురు అంటే నాకు అసహ్యం. అది దురాశతో మానవాళికి చేటు కలిగిస్తుంది. నాకు జీర్ణాశయవ్యాధి ఉంది గనక తాగకూడదు. అయినా, ఏదో ఒకరోజు విస్కీ తాగుతూ, మనం దీని గురించి సూటిగా మాట్లాడుకోవచ్చు. అయినా, అది సాధ్యం కాదేమో. మీరు కొలంబియన్లని హీనజాతికి చెందినవాళ్ళని అనుకుంటూ ఉంటారు. మేము హీనులం కాదు. కొలంబియన్లు ఎవరూ హీనజాతీయులు కాదు. మీరు ఒక మొండి ఘటం కోసం చూస్తుంటే, ఆ వ్యక్తిని నేనే. ఇందులో వేరే మాట లేదు. మీ ఆర్థిక బలిమితోటి, మీ దురహంకారంతోనూ అల్లెండీ ప్రభుత్వాన్ని కూల్చినట్లు, నా ప్రభుత్వాన్ని కూడా కూల్చే కుట్రకి తెరదీయవచ్చు. కానీ, నేను నా విశ్వాసాలకి దృఢంగా కట్టుబడతాను. నేను చిత్రహింసలని ప్రతిఘటించాను. మిమ్మల్ని కూడా ఎదిరిస్తాను. మేము చాలామందిని భరించాం, మా స్వేచ్ఛని సాధించుకున్నాం. కొలంబియాలో స్వేచ్ఛాప్రియులు ఉండాలని నేను కోరుకుంటాను. మీరు కలిసిరాకపోతే, నేను ఇతర దేశాలవైపు చూస్తాను. కొలంబియా ప్రపంచం మధ్యలో ఉంది. ఇది పసుపుపచ్చ సీతాకోకచిలుకల దేశం, ఔరెలియానో బెందియా వంటి సేనానాయకుల దేశం. ఆ పరంపరకు చెందివాడినే నేను. బహుశా ఆఖరువాడినేమో. మీరు నన్ను హత్య చేయవచ్చు. కానీ, నేను నా జనంలో జీవించి ఉంటాను. మేము అమెరికా దేశాలలో మీకంటే ముందునుంచే జీవిస్తూ ఉండిన జనాలం. గాలీ, పర్వతాలూ, కరీబియన్ సముద్రమూ, స్వేచ్ఛా కలగలిసి ఊపిరిపోసుకున్న ప్రజలం మేము. మీకు మా స్వేచ్ఛ అంటే నచ్చదు. సరే. నేను శ్వేతజాతికి చెందిన బానిస యజమానులతో కరచాలనం చేయబోను. శ్వేతజాతికి చెందిన స్వేచ్ఛాప్రియులతోటీ, అబ్రహాం లింకన్ వారసులతోటీ, అమెరికాలోని నల్ల రైతులు, శ్వేతజాతి రైతులతోటీ చేయి కలుపుతాను. కోవిడ్ నుంచి బతికి బట్టకట్టాక, ఇటలీ టుస్కనీ పర్వతాల అవతల యుద్ధరంగాన్ని చేరుకున్న తర్వాత వాళ్ళ సమాధుల దగ్గర నేను కన్నీరు కార్చాను, ప్రార్థనలు చేశాను. అమెరికా అంటే, నా దృష్టిలో వాళ్ళు మాత్రమే. వాళ్ళకే నేను తల వంచుతాను. మరెవ్వరికీ కాదు. దేశాధిపతీ, నన్ను పడగొట్టు. అమెరికా దేశాల ప్రజలూ, మానవాళీ స్పందిస్తారు. కొలంబియా ఇక ఉత్తర దిశవైపు చూడదు. ప్రపంచం వైపు చూస్తుంది. కొర్డోబా ఖలీఫా నాగరికతలో మా మూలాలు ఉన్నాయి. రిపబ్లిక్‌ని ఏర్పాటుచేసిన మధ్యధరా ప్రాంత రోమన్ లాటిన్ జనాలలోనూ, ప్రజాస్వామ్యాన్ని స్థాపించిన ఏథెన్స్ జనాలలోనూ మా మూలాలు ఉన్నాయి. మీరు ఇక్కడికి బానిసలుగా కొనితెచ్చిన నల్ల జాతీయుల ప్రతిఘటనా స్ఫూర్తి మా రక్తంలో ప్రవహిస్తుంది. వాషింగ్టన్ నగరం నిర్మాణమయినదానికంటే ముందే, అమెరికా దేశాలన్నిటిలో స్వేచ్ఛాయుతంగా పరిఢవిల్లిన ప్రాంతం కొలంబియా. అక్కడ, ఆ నల్లజాతి ప్రజల ఆఫ్రికా గీతాలలో నేను సేదదీరుతూ ఉంటాను. ఈజిప్షియన్ ఫారోల కాలంలోనే హస్తకళలు వికసించి, చిరిబికెట్ తొలి చిత్రకారులు నడయాడిన నేల మాది. మీరు మమ్మల్ని ఎప్పటికీ శాసించలేరు. స్వేచ్ఛ కోసం గర్జించి, సైమన్ బొలివర్ నాయకుడై కాపాడిన సీమ మాది. మా ప్రజలు కొంచెం భయస్తులు, సిగ్గరులు, అమాయకులు, దయగల మనుషులు. మా నుంచి మీరు దౌర్జన్యంగా లాక్కున్న పనామా కాలువని తిరిగి ఎలా స్వాధీనం చేసుకోవాలో మా జనాలకు తెలుసు. ఒకనాడు కొలంబియాగా, ఇప్పడు పనామాలో భాగంగా కొనసాగుతున్న బొకాస్ డెల్ టోరో ప్రాంతంలో మీరు హతమార్చిన రెండువందల మంది లాటిన్ అమెరికా యోధులు అక్కడే విశ్రమిస్తున్నారు. నేను ధిక్కార పతాకాన్ని ఎగరవేస్తున్నాను. నేను ఒంటరిగానే నిలబడినా, మా పూర్వీకుడు గైటాన్ చెప్పినట్లు ఈ జెండా లాటిన్ అమెరికన్ ఆత్మగౌరవంతో తలెత్తుకుని సగర్వంగా నిలబడుతుంది. అమెరికా దేశాధిపతీ, మీ పూర్వీకులు అమెరికాకి వలస వచ్చిన మనుషులు. మీ దిగ్బంధం మమ్మల్ని భయపెట్టబోదు. కొలంబియా అందమైన దేశం మాత్రమే కాదు, అది భూమికి మధ్యలో, ప్రపంచపు హృదయమై వుంది. ఈ రోజు నుంచి కొలంబియా ప్రపంచానికి తలుపులు తెరుస్తుంది. చేతులు చాచి అందరినీ ఆహ్వానిస్తున్నది. మేము స్వేచ్ఛ, జీవితం, మానవతా నిర్మాతలం. మా శ్రమ ఫలితంగా అమెరికాలో ప్రవేశించే వస్తువుల పైన మీరు 50శాతం సుంకం విధించబోతున్నారని తెలిసింది. మేమూ అదే పని చేస్తాము. మా ప్రజలు ఇక మొక్కజొన్న పండిస్తారు. మొక్కజొన్న పంటని కనిపెట్టింది కొలంబియాలోనే. మా ప్రజలు మొక్కజొన్నతో ప్రపంచం కడుపునింపుతారు.

# జగన్ అక్రమాస్తుల కేసుల్లో.. రోజువారీ విచారణ

**సీబీఐ కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశం**

**తెలంగాణ హైకోర్టు పర్యవేక్షించాలని సూచన**

**ఎమ్మెల్యే, ఎంపీల కేసులపై సుప్రీంకోర్టు తీర్పు ఈ కేసులకూ వర్తిస్తుందని స్పష్టీకరణ**

**వేరే రాష్ట్రానికి బదిలీ చేయక్కర్లేదని వెల్లడి**

**పదేళ్ల నుంచి ట్రయల్ ఒక్కడుగూ ముందుకు పడలేదు**

**సుప్రీంకోర్టు, హైకోర్టు స్పష్టంగా ఆదేశించినా జాప్యమే**

**రఘురామ తరపు సీనియర్ న్యాయవాది నివేదన**


**ఇది రాజకీయ పిటిషన్ అన్న ముకుల్ రోహత్గీ**

**బెయిల్ రద్దు పిటిషన్ ఉపసంహరించుకున్న రఘురామ**




న్యూఢిల్లీ, : వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి అక్రమాస్తుల కేసుల్లో రోజువారీ విచారణ చేపట్టాలని ట్రయల్ కోర్టు(సీబీఐ ప్రత్యేక కోర్టు)ను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేసుల విచారణ తీరును పర్యవేక్షించాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. జగన్ బెయిల్ రద్దు చేయాలని 2023 అక్టోబరు 6న, ఆయన అక్రమాస్తుల కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని అదే ఏడాది నవంబరు 1న అప్పటి వైసీపీ ఎంపీ, ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ రెండు పిటిషన్లను కలిపి సోమవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ వాదనలు వినిపించారు. కేసుల విచారణ జరగకుండా జగన్ అడ్డుపడుతున్నారని తెలిపారు. బెయిల్ మంజూరైన తర్వాత కోర్టుకు హాజరు కావడం లేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. జగన్ మాజీ ముఖ్యమంత్రి అని, ఆయన బెయిల్‌పై బయట ఉండడంతో విచారణకు అంతరాయం కలిగిస్తున్నారని, ప్రభావితం చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకాకుండా ఆయనకు మినహాయింపునిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీబీఐ కూడా సవాల్ చేయలేదని గుర్తు చేశారు. పదేళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదన్నారు. డిశ్చార్జ్ పిటిషన్లపై వాదనలు విని, ఎటువంటి నిర్ణయం వెలువరించకుండానే ఐదుగురు న్యాయాధికారులు బదిలీ అయ్యారని గుర్తుచేశారు. కనీసం ఒక్క డిశ్చార్జ్ పిటిషన్‌పైనా తుది నిర్ణయం రాలేదన్నారు. కేసుల బదిలీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు గత విచారణలోనే చెప్పిందని.. తామిప్పుడు కేసు విచారణ త్వరగా చేపట్టాలని, పర్యవేక్షణ పూర్తి స్థాయిలో జరగాలని కోరుతున్నామని శ్రీనివాసన్ తెలిపారు. గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పైనే ఉన్నారని, సుప్రీంకోర్టు, హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చినా ట్రయల్‌లో జాప్యం జరుగుతోందని, సీబీఐ కోర్టు శుక్ర, శనివారాల్లోనే కేసును విచారిస్తోందని మరోసారి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. జగన్ అక్రమాస్తుల కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ సీబీఐ సమగ్ర అఫిడవిట్ దాఖలు చేసినట్లు దర్యాప్తు సంస్థ తరపు న్యాయవాది వివరించారు. జగన్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. కేసుల విచారణను హైకోర్టు పర్యవేక్షిస్తోందని, ట్రయల్ కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఇది రాజకీయపరమైన పిటిషన్ అని తెలిపారు. అన్ని పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. తెలంగాణ హైకోర్టు జగన్ అక్రమాస్తుల కేసును పర్యవేక్షిస్తున్నందున కేసులను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాల్సిన అవసరం లేదని అభిప్రాయపడింది. గతంలో ఎమ్మెల్యే, ఎంపీల కేసుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ కేసులకు కూడా వర్తిస్తుందని స్పష్టంచేసింది. ట్రయల్ కోర్టు రోజువారీ విచారణ చేపట్టాలని, హైకోర్టు కూడా పర్యవేక్షించాలని ఆదేశిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్టు ప్రకటించింది. అలాగే హైకోర్టు పర్యవేక్షణ నేపథ్యంలో జగన్ బెయిల్ రద్దు చేయాలన్న పిటిషన్‌పై ప్రత్యేకంగా విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని పేర్కొంది. అందుకే పిటిషన్‌ను డిస్మిస్ చేయాలా.. ఉపసంహరించుకుంటారా అని ర ఘురామ తరపు సీనియర్ న్యాయవాదిని ప్రశ్నించింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్న ట్లు శ్రీనివాసన్ తెలుపగా.. ధర్మాసనం అంగీకరించింది. గతం లో జగన్ అక్రమాస్తుల కేసులను జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్‌తో కూడిన ధర్మాసనం విచారించగా.. అనూహ్యంగా గత విచారణ నుంచి ఆ కేసులు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనానికి బదిలీ అయిన విషయం విదితమే.

# ధ్యానం.. ప్రశాంతతకు మార్గం



ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి సహజం. ఫలితంగా చిరాకు, విసుగు, అనాసక్తత ఆవరించి జీవన నాణ్యత దెబ్బతింటుంది. కాబట్టి వీటిని వదిలించుకోవాలంటే మానసిక ప్రశాంతత చేకూర్చుకోవాలి. ఇందుకు అనువైన మార్గం 'ధ్యానం'! ధ్యానం అనేది కదలికలతో కూడుకున్న వ్యాయామం, కార్యక్రమం, చర్య కాదు. మనసు పెట్టి చేయవలసిన క్లిష్టమైన పని అంతకన్నా కాదు. అదొక విశ్రాంత స్థితి. నిద్రను మించిన లోతైన నిద్రావస్థ స్థితి. ఈ స్థితిలో మనసు స్థిరంగా, నిశ్చలంగా, ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడులు, ఆందోళనలు తొలిగి మనసు నిర్మలమవుతుంది. ఆ స్థితికి చేరుకోవడాన్నే 'ధ్యానం' అంటారు. ఆ స్థితికి చేరుకోవడం అంత తేలిక కాదు. మనసులో చెలరేగే ఆలోచనలను ఆపలేని నిస్సహాయులం మనం. ఆలోచనల సంకెళ్లు మన మనసును స్థిమితంగా ఉండనివ్వవు. కాబట్టి ధ్యాన స్థితికి చేరుకోవలంటే మనసులో చెలరేగే ఆలోచనలను బంధించే సహనం, సాధన అవసరం.

ధ్యాన స్థితికి ఎందుకు చేరుకోలేం?

ధ్యానం ప్రారంభించిన మొదట్లో ముందుకు వెళ్లలేకపోతున్న భావన కలగడం సహజం. ఇందుకు కారణం ధ్యానం మీద మనసు లగ్నం కాకపోవడమే! అయితే ధ్యానంలోకి చేరుకోవడానికంటే ముందు రెండు అంశాలను అర్థం చేసుకోవాలి. మన మనసు రెండు పనులు చేస్తూ ఉంటుంది. మొదటిది 'గ్రహింపు', రెండవది 'ఆచరింపు'. ధ్యానంలో ఆచరింపు అనే అంశాన్ని నెమ్మదింపజేసి, గ్రహింపును ఉత్తేజితంగా ఉంచాలి. గాఢమైన నిద్రావస్థ ధ్యాన స్థితికి చేరుకోవడానికి కొన్ని చిట్కాలు పాటించాలి. అవేంటంటే... సన్నద్ధం: ధ్యానం చేయడం కంటే అందుకు సన్నద్ధమవడం కష్టం. అయితే ధ్యానానికి ముందు అందుకు మనసు, శరీరాలను సిద్ధం చేయడం వల్ల ధ్యానం తేలికవుతుంది అని నిపుణులు చెబుతారు. ఊపిరి, శరీరాలను నెమ్మదించాలి: శ్వాస, మనసు, శరీరం అంతర్గతంగా ఒకదానితో మరొకటి అనుసంధానమై ఉంటాయి. శరీరాన్ని విశ్రాంతంగా ఉంచి, శ్వాసను నెమ్మదింపజేస్తే, మనసూ నిశ్చలంగా మారుతుంది. ఈ స్థితిలో నాడీ వ్యవస్థ ప్రేరేపితమవుతుంది. ఫలితంగా ఒత్తిడి తగ్గడం మొదలవుతుంది. ధ్యానం తేలికగా: ధ్యాన ముద్రలో కూర్చుని 5 సార్లు ఊపిరి పీల్చి వదలాలి. ముక్కుతో గాలి లోపలికి పీల్చుకుని, నోటి ద్వారా బయటకు వదలాలి. ఊపిరి లోతుగా, దీర్ఘంగా కొనసాగాలి. ఊపిరి పీల్చుకునే సమయంలో వర్తమానంతో కూడిన స్పృహ కలిగి ఉండాలి. ఊపిరి బయటకు వదిలేటప్పుడు కండరాలన్నిటినీ రిలాక్స్ చేయాలి. ఆ సమయంలోనే ఒత్తిడిలు, ఆందోళనలు బయటకు వెళ్లిపోతున్న భావన కలగాలి. ఇలా చేస్తున్నప్పుడు ప్రత్యేకంగా నాలుక, దవడ, కంఠం, నుదుటి మీద మనసు పెట్టాలి. సక్రమ పద్ధతి: ధ్యానానికి ముందు కొన్ని యోగాసనాలు వేసి శరీరాన్ని తేలికపరచవచ్చు. ధ్యానానికి ఉపకరించే ఆసనాలు... శేతుబంధాసనం, ధనురాసనం, బాలాసనం, అధోముఖ శవాసనం, అర్థ మత్స్యేంద్రాసనం, ఉత్తనాసనం, శుప్త మత్స్యేంద్రాసనం, పద్మాసనం, శవాసనం. ఈ ఆసనాలు వేసే సమయంలో ఊపిరి పీల్చుకున్నదానికంటే ఎక్కువ సమయంపాటు బయటకు వదలాలి అనే విషయం గుర్తు పెట్టుకోవాలి. ఉచ్వాసనిశ్వాసాలు నెమ్మదిగా సాగాలి మనసు ఆనందంగా: బాధను మరిచి, ఆనందాన్ని సొంతం చేసుకోవడమే మన మెదడు ప్రధాన ధ్యేయం. ధ్యానం చేసే సమయంలో కూడా ఇదే సూత్రాన్ని అనుసరించాలి. అంతా సవ్యంగానే ఉందనే భావన మనసులో నింపుకుంటే ధ్యానంలోకి పయనం సాధ్యపడుతుంది. అందుకోసం మీ జీవితంలో జరిగిన మంచి విషయాలను మననం చేసుకోవాలి. అంతా మంచే జరుగుతుందన్న సంతుష్టకరమైన భావన మనసులో నింపుకోవాలి. ధ్యానం కోసం నిశ్శద్దమైన ప్రదేశాన్ని ఎంచుకోవాలి. కోరిక బలంగా: ధ్యానం ఎందుకు చేయదలచుకున్నారో, ఎలాంటి ఫలితం కోరుకుంటున్నారో జ్ఞప్తికి తెచ్చుకోవాలి. ధ్యానానికి ముందు ఇలాంటి లోతైన ఆలోచన ధ్యానబలాన్ని పెంచుతుంది. ఉన్నది ఉన్నట్టు స్వీకరించాలి: ప్రారంభంలో మనసులో ఆలోచనలు చెలరేగి ధ్యానానికి భంగం కలగవచ్చు. ఆ సమయంలో మిమ్మల్ని మీరు విమర్శించుకోకుండా ఆ ఆలోచనలను అంగీకరించి, వాటిని దూరం చేసుకోవడం మీద పట్టు సాధించాలి. ఉన్నది ఉన్నట్టు స్వీకరించి మెరుగైన ధ్యానం కోసం ఆలోచనల మీద పట్టు సాధించాలి. ఏకాగ్రతను అభినందించాలి: ఏదైనా వస్తువును ఉపయోగిస్తే మనసు లగ్నమవడం తేలికవుతుంది. అలా చేయడం పొరపాటు కాదు. మనసు కేంద్రీకృతమయ్యేవరకూ ఏ వస్తువు మీదైనా మనసు లగ్నం చేయవచ్చు. అయితే ఆ సమయంలో మనసులో చోటుచేసుకునే నెమ్మదితనాన్ని గమనించాలి. ఏకాగ్రత కోసం మనసుకు శిక్షణ ఇచ్చే సమయంలోనే ఆనందాన్ని గ్రహించేలా కూడా మనసు శిక్షణ పొందుతుంది. కాబట్టి ధ్యానంలో పట్టు సాధించడం కోసం ఏదైనా వస్తువును ఉపయోగించుకోవచ్చు. అయితే అది వెలుగు విరజిమ్మేలా ఉండాలి.

# రైతుల ఖాతాల్లో నగదు జమ.. 4.41 లక్షల మందికి 569 కోట్ల సాయం

**రైతు కూలీలకు రూ.10 కోట్ల ఆత్మీయ భరోసా**

**ఒకే రోజు నాలుగు పథకాల అమలు ప్రారంభం**

**561 మండలాల్లో 577 గ్రామాల్లో లబ్దిదారులు**

**15,414 కుటుంబాలకు కొత్త రేషన్‌కార్డుల జారీ**

**పాత కార్డుల్లో అదనంగా 1.03 లక్షల మంది చేర్పు**

**72 వేల మందికి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు**

**ఇండ్ల కోసం 80.50 లక్షల మంది దరఖాస్తులు**

**ఇప్పటికి 40 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తి**

**ఇళ్ల స్థలాలున్న వారు 21.30 లక్షల మంది**

**స్థలాలు లేనివారు 18.7 లక్షల మందిగా నిర్ధారణ!**



హైదరాబాద్, : రైతు భరోసా పథకం నిధులు ఆదివారం (ఈ నెల 26) అర్ధరాత్రి నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో టకీ టకీమని పడతాయంటూ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగానే సోమవారం ఆయా రైతులకు నగదు జమ అయింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకం కింద 561 మండలాల్లోని 577 గ్రామాలకు చెందిన 4,41,911 మందికి పెట్టుబడి సాయం అందింది. మొత్తం 9,48,333 ఎకరాలకు సంబంధించి రూ.569 కోట్లు ఖాతాల్లో జమయ్యాయి. వీరితోపాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు కూడా సాయం అందింది. మొదటి విడతగా తొలి రోజు 18,180 మంది వ్యవసాయ కూలీల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.6 వేల చొప్పున జమ చేశారు. ఈ రెండు పథకాలకు కలిపి రూ.579 కోట్లను ఆర్థికశాఖ విడుదల చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఆదివారం ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిన విషయం తెలిసిందే. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు శ్రీకారం చుట్టిన రేవంత్ సర్కారు.. వీటి ద్వారా తొలిరోజు మొత్తం 6,15,677 మంది అర్హులకు లబ్ధి చేకూర్చింది. ఆయా గ్రామాల్లోని రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతోపాటు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులకు కార్డులు జారీ చేశారు. ఇల్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. 26న బ్యాంకులకు సెలవు కావడంతో సోమవారం ఉదయం నుంచి ఈ నిధులు రైతుల ఖాతాల్లోకి చేరాయి.

## భూమిలేని రైతు కూలీలకు రూ.6 వేలు..

తొలిసారిగా ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మొదటి విడతకుగాను రూ.10.91 కోట్లను విడుదల చేసింది. తొలి రోజు 18,180 మంది వ్యవసాయ కూలీల ఖాతాల్లో ఒక్కో కుటుంబానికి రూ.6 వేల చొప్పున ఈ నగదును జమ చేశారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. కాగా, గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన వారి నిరీక్షణ ఫలించింది. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల జారీని ప్రభుత్వం ప్రారంభించింది. వీటితోపాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేశారు. తొలి రోజు మొత్తం 15,414 కొత్త కార్డులు ఇచ్చారు. వీటి ద్వారా 51,912 మందికి లబ్ధి చేకూరనుంది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అదనపు సభ్యుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేశారు. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేయనున్నారు. ఇక ఇల్లులేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా 72 వేల మందికి తొలి రోజు ఇంటి పత్రాలను అందజేశారు.


## ఇండ్ల దరఖాస్తుల పరిశీలన వారంలో పూర్తి..

ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తుల పూర్తిస్థాయి పరిశీలన ప్రక్రియ మరో వారంలో పూర్తి కానుంది. ప్రస్తుతం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సర్వే కొనసాగుతోంది. 2023 డిసెంబరులో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం గ్రామీణ ప్రాంతాల్లో 69,83,895 దరఖాస్తులు, జీహెచ్ఎంసీ పరిధిలో 10,70,659 దరఖాస్తులు కలిపి మొత్తం 80,54,554 దరఖాస్తులు వచ్చాయి. జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు 7.77లక్షల దరఖాస్తుల పరిశీలన జరగ్గా.. మిగిలినవాటిని పరిశీలిస్తున్నారు. పథకం ప్రారంభానికి ముందుగానే దరఖాస్తుదారుల పరిశీలనతో పాటు, సర్వే చేసిన వాటిలో అర్హులు, అనర్హులను కూడా తేల్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం మొదటిదశలో క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారుల వివరాలను సేకరించాలని, రెండో దశలో వాటిని 360 డిగ్రీల సాఫ్ట్‌వేర్‌లో ఉంచి క్షుణ్ణంగా పరిశీలించి పథకానికి అర్హులో, కాదో తేల్చాలని నిర్ణయించింది. కాగా, ఈ నెల 26న ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడానికి ముందు.. మొదటి విడత అర్హులుగా తేల్చినవారి జాబితాలను ప్రకటించేందుకు గ్రామసభలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ గ్రామసభల్లోనే మరోసారి పథకానికి దరఖాస్తులు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. దాంతో పూర్తిస్థాయి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నిలిచిపోయింది.

## 40 లక్షల దరఖాస్తుల పరిశీలన..

మండలానికో గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు ప్రారంభమైన నేపథ్యంలో.. మళ్లీ ఇప్పుడు పూర్తిస్థాయి పరిశీలనపై అధికారులు దృష్టి సారించారు. పథకం కోసం వచ్చిన మొత్తం 80.50 లక్షల దరఖాస్తుల్లో ఇప్పటివరకు సుమారు 40 లక్షల వరకు పూర్తిస్థాయి పరిశీలన జరిగింది. ఇందులో 21.30 లక్షల మందికి ఇళ్ల స్థలాలుండగా.. మరో 18.70 లక్షల మందికి ఇళ్ల స్థలాలు లేవని తేలినట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఆర్‌సీసీ ఇండ్లలో ఉంటున్నట్టు వచ్చిన దరఖాస్తులను అధికారులు పక్కనబె ట్టారు. మొదటి ప్రాధాన్యం కింద ఎంచుకున్న కేటగిరీల వారికి ఇళ్లను కేటాయించిన తరువాత ఆర్‌సీసీ ఇండ్లలో ఉంటున్న వారిలోనూ నిజమైన అర్హులకు ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్నట్లు తెలిసింది. పూర్తిస్థాయి పరిశీలనలో వచ్చిన వివరాల ప్రకారం 28-30 శాతం రేకుల షెడ్లు, 25 శాతం గుడిసెలు, పూరిళ్లు, మిగిలిన వారు జీఐ షీట్లు, టార్పాలిన్ పట్టాలు కప్పుకొన్న ఇళ్లు, టైల్డ్ రూఫ్ ఇళ్లలో ఉంటున్నట్లు తేలింది. ఇక తాజాగా నిర్వహించిన గ్రామసభల్లోనూ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు లక్షల్లో వచ్చాయి. వీటి పరిశీలనకు అవసరమైన సూచనలను త్వరలో విడుదల చేయనున్నారు. పరిశీలన పూర్తయ్యాక అర్హులుగా తేలిన వారికి పథకం అందనుంది.

## రైతులకు శుభవార్త.. మళ్లీ ఖాతాల్లోకి డబ్బులు



దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. అది ఏంటంటే ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీం కింద రైతులకు 19వ విడత డబ్బుల సాయం అందించే తేదీ ఖారారైంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 24, 2025న విడుదల చేయబోతున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. ఈ పథకం కింద ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ రాష్ట్రం నుంచి ఈ 19వ విడత నిధులను విడుదల చేయనున్నారు. కిసాన్ యోజన కింద అర్హత కలిగిన రైతు ఖాతాకు రూ. 2,000 చొప్పున మంజూరు చేస్తారు.

### వ్యవసాయ శాఖ మంత్రి..

గత 18వ విడత, 2023 అక్టోబర్ 5న మహారాష్ట్రలోని వాషిమ్ నుంచి విడుదలయ్యింది. ఇందులో 9 కోట్ల రైతుల ఖాతాలకు రూ. 20,000 కోట్లను జమ చేశారు. ఈ విషయాన్ని బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన కర్పూరి ఠాకూర్ 101వ జయంతి వేడుకల్లో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ "వ్యవసాయం, రైతుల అభివృద్ధికి బీహార్ ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తుందని ప్రస్తావించారు. ఈ క్రమంలో 19వ విడత పంపిణీకి ప్రధాని బీహార్ రాబోతున్నారని స్పష్టం చేశారు.


### మూడు విడతలుగా...

ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2019లో భారత ప్రభుత్వం ప్రారంభించింది. ఇది రైతులకు ఆర్థిక సహాయం అందించడం, వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించబడింది. ఈ పథకం కింద అర్హత కలిగిన రైతులకు ఏడాదికి రూ. 6,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ మొత్తం మూడు విడతలుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 2,000 చొప్పున జమ చేస్తారు. ఈ పథకం ద్వారా రైతులకు మేలు చేయడమే కాక, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి నగదు రూపంలో సాయం అందిస్తున్నారు. ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 18 విడతలుగా రూ. 2 లక్షల కోట్లకు పైగా రైతుల ఖాతాలకు జమ చేశారు.

### పీఎం కిసాన్ లబ్ధిదారులు వారి జాబితాను ఎలా చూసుకోవాలంటే..

రైతులు తమ గ్రామం, జిల్లా, రాష్ట్రం ఆధారంగా యోజన లబ్ధిదారుల జాబితాను సులభంగా తనిఖీ చేసుకోవచ్చు. లభ్యమయ్యే సమాచారాన్ని తెలుసుకోవడానికి, మీరు ఈ క్రింది విధానాలను పాటించాలి. ముందుగా అధికారిక వెబ్‌సైట్ సందర్శించండి ఆ తర్వాత నో యూవర్ స్టేటస్ పై క్లిక్ చేయండి అక్కడ మీరు నమోదు చేసిన రిజి స్ట్రేషన్ నంబర్, క్యాప్చా ఎంటర్ చేయండి ఆ తర్వాత మీరు అప్లై చేసుకున్న సమాచారం మీకు చూపిస్తుంది జాబితాలో మీ పేరు ఉంటే మీరు ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందవచ్చు ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రతి సంవత్సరమూ కొనసాగించడమే కాక, క్రమం తప్పకుండా విడతలుగా రైతుల ఖాతాలకు డబ్బు జమ చేయడం ద్వారా, రైతులకు గణనీయమైన ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకం రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడుతోంది.

## ఫిబ్రవరి 1 నుంచి ఈ యూపీఐ లావాదేవీలు బంద్!




ఇంటర్నెట్ డెస్క్: మీరూ నిత్యం యూపీఐ చెల్లింపులు జరుపుతుంటారా? కూరగాయల కొనుగోలు మొదలు ఎలక్ట్రానిక్ ఉపకరణాల వరకూ అన్నింటికీ యూపీఐ ఆధారిత యాప్స్‌తో చెల్లింపులు చేస్తారా? అయితే, మీకు యూపీఐ ట్రాన్సాక్షన్ ఐడీ గురించి తెలిసే ఉంటుంది. ప్రతి లావాదేవీకి సంబంధించి ఈ ఐడీ ఆటోమేటిక్‌గా తయారవుతుంది. సాధారణంగా ఈ ఐడీలు ఆల్ఫాన్యూమరిక్ అంటే.. అంకెలు, అక్షరాలు మాత్రమే ఉండేలా జనరేట్ అవుతాయి. కొన్ని సందర్భాల్లో స్పెషల్ క్యారెక్టర్లు ఉన్న ఐడీలు కూడా ఉంటాయి

### 50:30:20 రూల్ పాటిస్తే.. మీ అప్పులు తీరి ధనవంతులవుతారు..

అయితే, ఈ ఐడీకి సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా ఓ సర్క్యులర్ జారీ చేసింది. దీని ప్రకారం, ఫిబ్రవరి 1 నుంచి స్పెషల్ క్యారెక్టర్లు ఉన్న ఐడీలను యూపీఐ కేంద్ర సిస్టమ్ అనుమతించదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలంటూ యూపీఐ వ్యవస్థలోని భాగస్వాములందరినీ ఎన్‌పీసీఐ తాజాగా అలర్ట్ చేసింది. కేవలం ఆల్ఫా న్యూమరిక్ ఐడీలు ఉన్న ట్రాన్సక్షన్స్‌ను మాత్రమే అనుమతిస్తామని పేర్కొంది. ఈ మేరకు జనవరి 9న ఓ సర్క్యులర్ జారీ చేసింది. యూపీఐకి సంబంధించి సాంకేతిక స్పెసిఫికేషన్స్‌కు అనుగుణంగా ఈ మార్పులు చేసినట్టు ఎన్‌పీసీఐ పేర్కొంది. కొద్ది మంది మినహా దాదాపుగా అందరూ భాగస్వాములు కొత్త నిబంధనలకు అనుగుణంగా మార్పులు చేసినట్టు కూడా ఎన్‌పీసీఐ పేర్కొంది స్టాక్ మార్కెట్లో నిన్నటి నష్టాలకు బ్రేక్.. ఈరోజు మాత్రం.. ఇక తాజాగా డేటా ప్రకారం, గత డిసెంబర్ నెలలో యూపీఐ లావాదేవీల సంఖ్య రికార్డు స్థాయిలో 16.73 బిలియన్లకు చేరుకుంది. అంతకుముందు, నెలతో పోలిస్తే దాదాపు 8 శాతం మేర లావాదేవీల సంఖ్య పెరిగింది. ఇక విలువ పరంగా చూస్తే గత డిసెంబర్‌లో రూ.23.25 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. కాగా, యూపీఐ మోసాలపై కూడా ఎన్‌పీసీఐ మరో ప్రకటనలో చేసింది. ఇటీవల కాలంలో జంప్డ్ డిపాజిట్ స్కామ్స్ ఎక్కువయ్యాయన్న వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ తరహా స్కామ్‌లల్లో సైబర్ నేరగాళ్లు కొద్ది మొత్తంలో బాధితులకు డబ్బు బదిలీ చేసి ఆపై వారిని మాయచేసి అధిక మొత్తంలో డబ్బులు తమ అకౌంట్లల్లోకి బదిలీ చేయించుకుంటున్నారట. దీనిపై క్లారిటీ ఇచ్చిన ఎన్‌పీసీఐ.. యూపీఐ యాప్ ఓపెన్ చేసినం మాత్రాన లావాదేవీకి అనుమతి లభించదని స్పష్టం చేసిది. యూజర్లు యూపీఐ పిన్ ఎంటర్ చేస్తేనే ట్రాన్సాక్షన్ పూర్తవుతుందని స్పష్టం చేసింది. ఈ దశ దాటకుండా లావాదేవీ పూర్తయ్యే ప్రసక్తే లేదని భరోసా ఇచ్చింది.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం?

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలుకు సర్కారు యోచన**

**-హాజరు శాతం పెరిగేందుకు అవకాశం**

**- విద్యార్థుల ఆకలి బాధలకు సెలవు..**




వాంకిడి, : ప్రభుత్వజూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వ యోచిస్తోంది. జిల్లాలో మొత్తం 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో 5వేలకు పేగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాల నుంచి మండలాల్లోని ప్రలుగ్రామాలు దాదాపు 12నుంచి 15కిలోమీటర్లు దూరం ఉన్నాయి. పరిసర గ్రామాల నుంచి సరైన రవాణా సదుపాయాలు లేక విద్యార్థులు సకాలంలో తరగతులకు హాజరు కావడంలేదు. పైగా ఇంటినుంచి బయల్దేరే సమయానికి భోజనం తయారు కాకపోవడం, బస్సులు అందవన్న కారణంగా చాలామంది విద్యార్థులు ఖాళీ కడుపుతోనే కళాశాలకు వస్తున్నారు. ఉదయం కశాళాలకు వచ్చిన అనేకమంది విద్యార్థులు మధ్యాహ్నం ఆకలికి తట్టుకోలేక ఇళ్లకు వెళ్తున్నట్లు అధ్యాపకులు చెబుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ ఆకలికి తట్టుకోలేక మధ్యాహ్నం నుంచే ఇంటిముఖం పడుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉన్నతవిద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసే పనిలో పడింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి మధ్యాహ్నభోజన పథకం అమలుకు శ్రీకారం చుపుతారని అధికారులు వివరిస్తున్నారు.

- హాజరుశాతం పెరిగేందుకు వీలు..

మధ్యాహ్న భోజన పథకం అమలుతో ప్రధానంగా డ్రాపౌట్లు తగ్గిపోయి హాజరు శాతం పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేయకపోవడంతో నీరసంగా ఉంటూ తరగతుల్లో అధ్యాపకుల బోధనలు అర్థం కావడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. దీంతోపాటు ఇంటర్ ఉత్తీర్ణతశాతం కూడా తగ్గడానికి కారణం అవుతుందని అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్నభోజనం అమలై క్రమం తప్పకుండా విద్యార్థులు తరగతులకు హాజరైతే ఇలాంటి సమస్య ఉండదని భావిస్తున్నారు.

- గతంలో ఇలా చేశారు..

# పాల సేకరణలో కోత

**రైతుల నుంచి పది శాతం మేర తగ్గించి తీసుకుంటున్న విశాఖడెయిరీ సిబ్బంది**

**లేదంటే వారానికి ఒక రోజు పాల కేంద్రం మూసివేత**

**సొసైటీలకు ఇటీవల ఉత్తర్వులు జారీ**

**మిగిలిన పాలను ఏం చేయాలని ప్రశ్నిస్తున్న రైతులు**

**డెయిరీ యాజమాన్య తీరుపై ఆగ్రహం**



చోడవరం,పాల ఉత్పత్తిదారులపై విశాఖ డెయిరీ ఆంక్షల కత్తి ఝుళిపిస్తున్నది. ఇప్పటికే ఆవు పాల సేకరణ ధరను తగ్గించిన విశాఖ డెయిరీ యాజమాన్యం, తాజాగా పాల సేకరణను కుదించింది. రైతులు తీసుకువచ్చే పాలలో 90 శాతం మాత్రమే సేకరించాలని సిబ్బందిని ఆదేశించింది. లేదంటూ వారంలో ఒక రోజు పాల సేకరణ ఆపేయాలని స్పష్టం చేసింది. విశాఖ డెయిరీ యాజమాన్య తీరుపై రైతులు భగ్గుమంటున్నారు. విశాఖ డెయిరీ యాజమాన్యం గత ఏడాది అక్టోబరు నుంచి ఆవు పాల సేకరణ ధరను లీటరుకు దాదాపు నాలుగు రూపాయలు తగ్గించిన విషయం తెలిసిందే. దీంతో ఆవుల పోషణ గిట్టుబాటుకాని పరిస్థితి నెలకొంది. డెయిరీ యాజమాన్యం తీరును నిరసిస్తూ పాల ఉత్పత్తిదారులు ఆయా కేంద్రాల వల్ల ఆందోళనలు చేశారు. అయినప్పటికీ పాత ధరను పునరుద్ధరించలేదు. తాజాగా పాల సేకరణకు కూడా పరిమితులు విధించింది. గత మూడు రోజులుగా పాల కేంద్రాల్లో సిబ్బంది ఆయా రైతులు తీసుకువచ్చే పాలలో లీటరుకు వంద మిల్లీలీటర్ల తగ్గించి తీసుకుంటున్నారు. ఐదు లీటర్ల పాలు తెచ్చిన రైతు నుంచి నాలుగున్నర లీటర్లు మాత్రమే తీసుకుని, మిగిలిన అర లీటరు పాలను వెనక్కు ఇచ్చేస్తున్నారు. ఇదేమిటని రైతులు ప్రశ్నించగా.. పాల మార్కెటింగ్‌లో నెలకొన్న ఇబ్బందుల దృష్ట్యా పాల సేకరణ తగ్గించాలని, లేకపోతే వారంలో ఒక రోజు పాల కేంద్రాన్ని మూసివేయాలని నాలుగు రోజుల క్రితం డెయిరీ నుంచి సర్క్యులర్ వచ్చిందని సిబ్బంది చెబుతున్నారు. పాల సేకరణలో కోత విధిస్తే.. మిగిలిన పాలను తాము ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు. రెండు ఆవులు వున్న రైతులు రోజూ డెయిరీకి 20 లీటర్లకు తగ్గకుండా పాలను సరఫరా చేస్తుంటారు. విశాఖ డెయిరీ విధించిన కొత్త నిబంధన కారణంగా రెండు లీటర్ల పాలు వృథా అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఒక్కో పాల సంఘంలో రోజుకి కనీసం 80 లీటర్లు, గరిష్ఠంగా 500 లీటర్ల వరకు పాల సేకరణ తగ్గిపోతుంది. వ్యవసాయం అంత లాభసాటిగా లేకపోవడం వల్ల చాలామంది అప్పులు చేసి పాడి పశువులు కొనుగోలు చేశారు. కొంతమంది రైతులు విశాఖ డెయిరీని నమ్ముకొని బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని పది నుంచి 20 వరకు పశువులతో మినీ డెయిరీలు నడుపుతున్నారు. ఇప్పుడు పాల సేకరణ తగ్గిస్తే తాము తీవ్రంగా నష్టపోతామ ని ఆయా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### విశాఖ డెయిరీని నమ్ముకున్నందుకా..?

జనపరెడ్డి జగ్గారావు, నరసయ్యపేట, చోడవరం మండలం

ఇంతకాలం ప్రైవేటు డెయిరీలకు పాలు పోయకుండా విశాఖ డెయిరీనే నమ్ముకున్నందుకు మాకు బాగానే గుణపాఠం చెబుతున్నారు. ఇప్పటికే ఆవు పాల ధరను 15 శాతానికిపైగా తగించారు. ఇప్పుడు లీటరుకు వంద ఎం.ఎల్. తగ్గించి తీసుకుంటున్నారు. మిగిలిన పాలను ఏం చేయాలో డెయిరే యాజమాన్యమే చెప్పాలి.

# కాలుష్య కోరల్లో మామిడిపాలెం

**రాయి క్వారీలు, స్టోన్ క్రషర్లతో**

**ఎగిసిపడుతున్న దుమ్ము, ధూళి**

**కిడ్నీ, శ్వాసకోశ వ్యాధులబారిన గ్రామస్థులు**

**నాలుగేళ్లలో 25 మంది మృత్యువాత**

**1,421 మందికి వైద్య పరీక్షలు..**

**300 మంది కిడ్నీ వ్యాధి బాధితులు**

**క్వారీలు, క్రషర్లపై చర్యలు తీసుకోని అధికారులు**



తుమ్మపాల, అనకాపల్లి మండలం మామిడిపాలెం గ్రామానికి సమీపంలోని రాయి క్వారీలు, స్టోన్ క్రషర్ల నుంచి వెలువడుతున్న కాలుష్యంతో ప్రజలు పెద్ద సంఖ్యలో కిడ్నీ, శ్వాసకోశ సంబంధ వ్యాధులబారిన పడుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించి ఏటా పలువురు మృత్యువాత పడుతున్నారు. మామిడిపాలెం పంచాయతీలో సుమారు మూడు వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఈ రెవెన్యూ పరిధిలో ఐదు రాయి క్వారీలు, రెండు స్టోన్ క్రషర్లు వున్నాయి. పక్కనే వున్న బవులవాడ పచాయతీలో మామిడిపాలెం మెయిన్‌రోడ్డును ఆనుకొని అల్లిఖానుడుపాలెం, దర్జీనగర్, బవులవాడ గ్రామాల్లో మరికొన్ని క్వారీలు, క్రషర్లు వున్నాయి. క్వారీల్లో రాయి తీత కోసం భారీ ఎత్తున పేలుళ్లు జరుపుతుంటారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున దుమ్ము, ధూళి ఎగిసి, నివాసాలపైకి వస్తున్నది. ఇక స్టోన్ క్రషర్ల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. క్వారీల్లో పేలుళ్ల సమయంలోనే దుమ్ము ఎగిసిపడుతుంటుంది. కానీ స్టోర్ క్రషర్లు ఆడుతున్నంత సేపు దుమ్ము, ధూళి పెద్ద ఎత్తున ఎగుస్తుంటుంది. ఇళ్లు, పొలాలు, తోటలు, ఖాళీ స్థలాలు... ఎక్కడ చూసినా తెల్లటి బూడిద పేరుకుపోయి కనిపిస్తుంది. దుమ్ము, ధూళితో నిండిన గాలిని పీల్చడం, కలుషితమైన భూగర్భ జలాలను తాగడం వల్ల ప్రజలు శ్వాసకోశ, కిడ్నీ సంబంధ వ్యాధులబారిన పడుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా మారుతుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారు. క్వారీలు, క్రషర్ల నిర్వాహకులు నిబంధనలను గాలికొదిలేస్తున్నప్పటికీ సంబంధింత అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారని మామిడిపాలెం గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గత నాలుగేళ్లలో కిడ్నీ సంబంధ వ్యాధులతో 25 మంది మృతిచెందారు.

1,421 మందిలో 300 మంది కిడ్నీ వ్యాధి బాధితులు

అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ ఆర్థిక సహాయంతో ఇటీవల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు వైద్య శిబిరంలో 1,421 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వీరిలో 300 మంది కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్టు వైద్యులు నిర్ధారించారు. ఇంకా పలువురు శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. గ్రామంలో మిగిలిన వారికి కూడా వైద్యపరీక్షలు నిర్వహిస్తే మరింత మంది బాధితులు వుంటారని అంటున్నారు. వైద్య శిబిరంలో కిడ్నీ వ్యాధిబారిన పడినట్టు తెలుసుకున్న పలువురు.. వైద్య సేవల కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నారు. పరిస్థితి ముదరడంతో పూడి రాము, జెర్రిపోతుల శ్రీను, సాలాపు సన్యాసిరావు, ముమ్మిడి మహేష్ దయాలసిస్ చేయించుకుంటున్నారు.

కిడ్నీ వ్యా?ధితో మృతిచెందిన వారు..

గోరపల్లి సత్యారావు, వుప్పులూరి అప్పారావు, కోరుకొండ అప్పారావు, జబ్బాక పదమటమ్మ, పడాల పరదేశమ్మ, సాలాపు రాములమ్మ, కరణం భారతి, చిన్ని రమణ, బోగాది అప్పారావు, పూడి సత్యవతి, జబ్బాక బాలాజీ, బొబ్బర వెంకటరావు, దాడి భూలక్ష్మి, చిన్ని రాములమ్మ, మునగపాక జగాప్పు, కోరుకొండ అబ్బాయి, కోరుకొండ రాము, గన్ను దేముడు, మోసూరి మారిబాబు, కోరుకొండ నాయుడు, బొగాది లక్ష్మణమ్మ, మేడిశెట్టి ఎరుకునాయుడు, ఉప్పులూరి అప్పారావు, అట్టా సురేష్, కోరుకొండ బాబురావు, కోరుకొండ లక్ష్మి.

### రోజులు లెక్కపెడుతున్నాను..

**పూడి సంతోష్, మామిడిపాలెం**

కిడ్నీ వ్యాధిబారిన పడి నరకయాతన అనుభవిస్తున్నాను. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో పూర్తిస్థాయిలో వైద్యం చేయించుకోలేకపోతున్నాను. నా మీద కుటుంబం ఆధారపడి ఉన్నప్పటికీ ఏమీ చేయలేని పరిస్థితుల్లో రోజులు లెక్క పెడుతున్నాను. అధికారులు ఇప్పటికైనా స్పందించి క్వారీలు, క్రషర్ల కాలుష్యం నుంచి గ్రామస్థులను రక్షించాలి.

# పెట్టుబడుల గమ్యస్థానం తెలంగాణ



రానున్న రోజుల్లో హైదరాబాద్ మహానగరాన్ని ఏ విధంగా తీర్చిదిద్దబోతున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, మధ్యలో రేడియల్ రోడ్లు, పారిశ్రామిక క్లస్టర్లు... ఇలా అనేక అంశాలకు సంబంధించి తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రి దావోస్ వేదికగా ఆవిష్కరించారు. దావోస్ కేంద్రంగా జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సు 2025లో గత ఏడాదితో పోలిస్తే తెలంగాణకు నాలుగు రెట్లు అధికంగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ సంస్థలు ఆసక్తి చూపించాయంటే ఆ ప్రయత్నంలో ప్రభుత్వం భారీ విజయం సాధించినట్టే. నాయకత్వ కృషి ఎంతో ఉంటే తప్ప పెట్టుబడులు రావు. నమ్మకం కలగందే పెట్టుబడులకు సంస్థలు కూడా ముందుకు రావు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 'తెలంగాణ రైజింగ్' అన్న నినాదంతో అనుసరిస్తున్న విధానాలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు దోహదపడ్డాయి. అందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం దావోస్‌లో అడుగుపెట్టిన క్షణం నుంచి నిరంతరం శ్రమించింది. పరిమితమైన సమయంలో క్షణం తీరికలేకుండా ప్రపంచ దిగ్గజాలతో సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రి మాటల్లో చెప్పాలంటే 'తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించడం ద్వారా అధిక పెట్టుబడులను ఆకర్షించాం. గత ఏడాది మా ప్రభుత్వం రూపొందించిన అనుకూల విధానాలే దీనికి కారణం' అన్నారు. ఆయన ప్రయత్నాల ఫలితంగానే ఈ రోజు తెలంగాణ పేరు ప్రపంచ వేదికలపై వినిపిస్తోంది. ఏకంగా రూ.1,78,950 కోట్ల విలువ చేసే పెట్టుబడులు తెలంగాణకు రావడమంటే ఆషామాషీ కాదు. వీటితో దాదాపు 50 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. పరోక్షంగా అనేక మందికి ఉపాధి లభిస్తుంది. దావోస్‌లో 'కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్' అన్న అంశంపై వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహించిన సదస్సులోను, 'రీఇమేజింగ్ అర్బన్ మొబిలిటీ ట్రెండ్స్, ఇన్నోవేషన్స్ అండ్ ఆపర్చునిటీస్ 2030 అండ్ బియాండ్' అన్న అంశంపై భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ), హెచ్‌ఎంసీ సంయుక్తంగా నిర్వహించిన సదస్సులోను తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలు, లక్ష్యాలను ప్రపంచ దిగ్గజాల ముందు ముఖ్యమంత్రి స్పష్టంగా ఆవిష్కరించారు. కమ్యూనికేషన్ రంగంలో శరవేగంగా వచ్చిన మార్పులను అందిపుచ్చుకోవడంలో రాజీవ్‌గాంధీని, సరళీకృత ఆర్థిక విధానాలతో దేశానికి మార్గనిర్దేశకులైన పీవీ నరసింహారావును, అలాగే హైదరాబాద్‌లో ఐటీ రంగ విస్తరణకు చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలు, హైదరాబాద్ ఒక మహానగరంగా విస్తరించడానికి విస్తృతమైన మౌలిక సదుపాయాలు కల్పించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి లాంటి నేతలు చూపిన బాటను కొనసాగిస్తామని, దేశాన్ని ఐదు ట్రిలియన్ల ఎకానమీగా తీర్చిదిద్దాలన్న ప్రధానమంత్రి సంకల్పానికి తెలంగాణ వంతుగా నిలబడతామనీ దావోస్‌లో రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. మూడు పార్టీలకు చెందిన ముగ్గురు ముఖ్యమంత్రులు ఒకే వేదికపైన మాట్లాడిన సందర్భంలో కూడా రేవంత్‌రెడ్డి తన వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. సరిహద్దు రాష్ట్రాలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీపడతామన్నారు. మూడు రాష్ట్రాల నుంచి గలగలా పారే కృష్ణా, గోదావరి నదులతో పోలుస్తూ ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా మూడు రాష్ట్రాలూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన నాయకుడు రేవంత్‌రెడ్డి. ఆ మాటలు ప్రపంచ ఆర్థిక సదస్సు మోడరేటర్ సమీర్ శరణ్‌నే కాదు.. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలను కూడా ఆకర్షించాయి. మూడు రోజుల దావోస్ పర్యటనలో రేవంత్‌రెడ్డి ఇదే ఒరవడిని కొనసాగించారు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఆయన స్పీడ్ ఒక అసెట్. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం గత ఏడాది కాలంలో దూరదృష్టితో అమలు చేస్తున్న ప్రణాళికలు పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగిస్తున్నాయి. కొత్తగా డేటా సెంటర్ల ఏర్పాటు లేదా విస్తరణకు ఆయా సంస్థలు చొరవ చూపడానికి అదీ ఒక కారణమే. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో శరవేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను అందరికన్నా ముందుగా అందిపుచ్చుకుని హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి సదస్సును నిర్వహించడమే కాకుండా, ప్రత్యేకంగా ఏఐ సిటీ నిర్మించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆ రంగంలో విస్తరించాలన్న సంస్థల్లో విశ్వాసాన్ని పెంచింది. హైదరాబాద్ కేంద్ర బిందువుగా డేటా సెంటర్లను నెలకొల్పడానికి ఐటీ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయంటే, అందుకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా నిలుస్తున్న తీరు ఆయా సంస్థలకు నమ్మకం కలిగిస్తున్నది. ఎలక్ట్రిక్ వాహనాలపై రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీల మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాలను అందిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు పెరగడం, కాలుష్య కారక వాహనాలను తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో అర్థమవుతుంది. మూసీ ప్రక్షాళన కూడా హైదరాబాద్ నగర భవిష్యత్తుకు ఒక బృహత్తరమైన ప్రణాళిక. కొందరు కావాలని కూల్చివేతలుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేసినప్పటికీ మరో వంద సంవత్సరాల పాటు హైదరాబాద్ కాలుష్య రహిత, పర్యావరణ హితమైన నగరంగా విలసిల్లాలని చేపట్టిందే మూసీ పునరుజ్జీవం. కాలుష్య కాసారంగా మారిన మూసీని ప్రక్షాళన చేసి, ఈ మహానగర నీటి అవసరాలను తీర్చడమే కాకుండా, నల్గొండ ప్రజల సాగునీరు వంటి అనేక విషయాలతో ముడిపడిన అంశాలను దావోస్ వేదికగా ముఖ్యమంత్రి వివరించారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ మహానగరాన్ని ఏ విధంగా తీర్చిదిద్దబోతున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, మధ్యలో రేడియల్ రోడ్లు, పారిశ్రామిక క్లస్టర్లు... ఇలా అన్ని విషయాలకు సంబంధించి తెలంగాణ భవిష్యత్తు ప్రణాళికలను ముఖ్యమంత్రి దావోస్ వేదికగా ఆవిష్కరించారు. ప్రపంచ వేదికల్లో తెలంగాణ ఇమేజ్‌ని పెంచాలన్న ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో పెట్టుబడులను కొందరు హేళన చేస్తున్నారు. అయితే, రాష్ట్రానికి మంచి చేస్తున్నారా లేక రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తున్నారా అన్నది ప్రజలు గమనిస్తూ ఉంటారు. హైదరాబాద్‌లో ఉన్న కంపెనీతో దావోస్‌లో ఒప్పందమేంటని కొందరు వ్యంగ్య ధోరణులు ప్రదర్శిస్తున్నారు. వారి హయాంలోనూ అదే జరిగినా, మరిచిపోయి నిస్సిగ్గుగా తెరమీదకు వస్తుంటారు. నిజానికి హైదరాబాద్‌కు చెందిన ఒక కంపెనీ తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్‌లలోనూ విస్తరణకు ఉన్న అవకాశాలను అధ్యయనం చేసింది. ఆయా ప్రభుత్వాల నుంచి లభించే ప్రోత్సాహకాలు, అవకాశాలు, అపాయింట్‌మెంట్స్...

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710